



# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 86 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శుక్రవారం 19 డిసెంబర్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-


### సీఎం చంద్రబాబుకు

# బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డ్



- అభినందనలు తెలిపిన మంత్రులు, సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లు
- ధైర్యంతో సంస్కరణలు చేయడం చంద్రబాబుకే సాధ్యమన్న మంత్రి పయ్యావుల
- ముఖ్యమంత్రికి అవార్డు రావడం రాష్ట్రానికే గర్వకారణమన్న అచ్చెన్నాయుడు
- టీమ్ వర్క్‌తోనే బిజినెస్ రిఫార్మర్ అవార్డు దక్కిందని సీఎం వ్యాఖ్య

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఎకనామిక్ టైమ్స్ 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు ప్రకటించడం పట్ల పలువురు మంత్రులు, అధికారులు, జిల్లా కలెక్టర్లు శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో సీఎంగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఎన్నో పాలనా సంస్కరణలు తెచ్చిన సీఎం చంద్రబాబు... 4వ సారి సీఎంగా బాధ్యతలు చేపట్టాక... రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తున్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టేలా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు గడచిన 18 నెలల కాలంలో వివిధ సంస్కరణలు అమలు చేశారు. రాష్టానికి పెట్టుబడులను ఆకర్షించేలా ఇప్పటే 25 పాలసీలు తెచ్చారు. దీంతో పాటు దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా పెట్టుబడిదారులకు ఇచ్చే ప్రొత్సాహకాల కోసం ఎస్క్రో ఖాతా తెరవాలని నిర్ణయించారు. ఇలాంటి అనేక పాలసీలను రూపొందించిన సీఎం చంద్రబాబుకు గుర్తింపుగా ఎకనమిక్ టైమ్స్ అవార్డు ప్రకటించింది. 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్'గా సీఎం చంద్రబాబును దేశంలోని వివిధ ప్రముఖులతో కూడిన జ్యూరీ ఎంపిక చేసింది. గురువారం సచివాలయంలో జరిగిన 5వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో అవార్డు వచ్చిన అంశాన్ని మంత్రి అచ్చెన్నాయుడు ప్రస్తావించారు. మంత్రులు, సీఎస్, కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లు ముఖ్యమంత్రిని అభినందించారు.

**ఏపీ అభివృద్ధి మంత్రం నాయుడుగిరి : మంత్రులు**

సీఎం చంద్రబాబుకు ఎకనామిక్ అవార్డు రావడంపై కలెక్టర్ల కాన్ఫరెన్సులో మిగతా .. 2లో..

### ఇంట గెలిచాం కాబట్టే..

# రచ్చ గెలుస్తున్నాం..

### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



**గుడివాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎవరి కర్తవ్యాన్ని వారు నిర్వర్తిస్తే మన దేశం మరింత ముందుకు వెళ్తుందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. ఇప్పటికే గణనీయమైన అభివృద్ధిని సాధించిందని చెప్పారు. కృష్ణా జిల్లా గుడివాడలోని ఏఎన్నార్ కళాశాల వజ్రోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడారు. "ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం భారత్ అని ఐఎంఎఫ్ నివేదిక ఇచ్చింది. అమెరికాలోని ప్రముఖ వైద్యుల్లో సగం మంది భారతీయులే. ఇంట గెలిచాం.. కాబట్టే రచ్చ గెలుస్తున్నాం. సవాళ్లను గుర్తించి ముందుకెళ్లాలి. సంపద, సంక్షేమం అందరికీ అందాలి. 18 శాతం మంది ఇంకా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారు.. వారిని ఆదుకోవాలి. ఆర్థికంగా, సామాజికంగా, దౌత్యపరంగా దేశం నూతన శకాన్ని ఆవిష్కరిస్తోంది. 9 ఏళ్ల క్రితం 15 శాతానికే పరిమితైన డిజిటల్ వినియోగం.. నేడు 'డిజిటల్ ఇండియా' కార్యక్రమంతో 48 శాతానికి చేరింది. విద్యార్థులు దీనిపై మరింత దృష్టిపెట్టాలి" అని మిగతా .. 2లో..

# ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగానికి భారీ ప్రోత్సాహం

### అనంతపురం, విజయనగరంలలో రెండు కొత్త ఎంఎస్ఎంఈ విస్తరణ కేంద్రాలకు కేంద్రం ఆమోదం

### రాష్ట్ర ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక వృద్ధికి గణనీయమైన ప్రోత్సాహాన్ని అందిస్తూ, ఎంఎస్ఎంఈ సంస్థలను ప్రోత్సహించే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూపొందించిన రాష్ట్ర ప్రతిష్టాత్మక కార్యక్రమం "ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త"కు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, రాష్ట్రంలో ఎంఎస్ఎంఈ విస్తరణ కేంద్రాల ఏర్పాటు కోసం భారత ప్రభుత్వం అనంతపురం, విజయనగరం లో ఏర్పాటుకు ఆమోదం తెలిపిందని సూక్ష్మ, చిన్న,మధ్య తరహా పరిశ్రమల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. తమ మంత్రిత్వ శాఖకు ఒక ప్రతిపాదనను పంపి సంబంధిత మంత్రి, అధికారులకు ఎంఎస్ఎంఈ విభాగానికి మార్గనిర్దేశం చేయడం కోసం తాము చేసిన నిరంతర ప్రయత్నాలు, భారత ప్రభుత్వ ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖతో ఆయన జరిపిన సంప్రదింపుల ఫలితంగా, మంగళవారం అనంతపురం, మిగతా .. 2లో..

# నీళ్లుంటేనే రైతుకు మనః శాంతి

- ఒక మీటరు మట్టం పెరిగినా ఎంతో మేలు
- విద్యుత్తు కూడా ఆదా అవుతుంది
- వర్షాకాలం చివరి రోజుకి అన్ని రిజర్వాయర్లు నీటితో నిండిపోవాలి
- చిన్న చెరువులపైనా ప్రత్యేక దృష్టి పెట్టాలి - కాలువల ఆక్రమణలు తొలగించండి
- నీటి తీరువా చెల్లింపుపై రైతులకు అవగాహన కల్పించండి
- జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** నీళ్లు సమృద్ధిగా లభించినప్పుడు రైతులకు మనఃశాంతి ఉంటుందని, నీటి సంరక్షణ అనేది అన్నిటికంటే అతిముఖ్యమైన అంశంగా జిల్లా కలెక్టర్లు భావించి జిల్లాలో నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్ తెలిపారు. అందరి నీటి భద్రత (వాటర్ సెక్యూరిటీ ఫర్ ఆల్) అనే అంశంపై ఆయన జిల్లా కలెక్టర్ల సదస్సులో పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేశారు. రాష్ట్రంలో అందరికీ నీటి భద్రత కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని దీనికి అనుగుణంగా జిల్లాలో నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. వర్షాకాలంలో మిగతా .. 2లో..

### నకిలీ మద్యం కేసు..

# జోగి రమేశ్ సోదరులకు దక్కని ఊరట



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** నకిలీ మద్యం కేసులో వైకాపా నేత, మాజీ మంత్రి జోగి రమేశ్ సోదరులకు ఊరట దక్కలేదు. ఏ2 జగన్‌మోహన్ రావు, ఏ18 జోగి రమేశ్, ఏ19 జోగి రాము బెయిల్ పిటిషన్లను విజయవాడలోని ఎక్సైజ్ కోర్టు తిరస్కరించింది. కొంతమంది నిందితులకు బెయిల్ మంజూరు మిగతా .. 2లో..

### సిడ్నీ ఉగ్ర దాడి ఘటన..

# దర్యాప్తులో భారత బృందం..



**విశ్వం వాయిస్ న్యూస్ :** ఆస్ట్రేలియాలో మారణహోమం సృష్టించిన ఉగ్రవాది సాజిద్ అక్రమ్ (50)ను హైదరాబాదీగా గుర్తించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఉగ్రదాడి దర్యాప్తులో ఆస్ట్రేలియా అధికారులకు సాయం చేసేందుకు ఓ బృందాన్ని అక్కడికి పంపించాలని నిర్ణయించుకున్నట్లు మిగతా .. 2లో..

### 'టారిఫ్'.. ఈ పదమంటే

# నాకెంతో ఇష్టం : డొనాల్డ్ ట్రంప్



**విశ్వం వాయిస్ న్యూస్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తమ దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. తన పదవి కాలంలో మెరుగుపడిన ఆర్థిక వ్యవస్థ, సరిహద్దు భద్రత, వలస విధానాలు, దేశాలపై టారిఫ్‌లు తదితర అంశాల గురించి ప్రస్తావించారు. భారత్-పాక్ సహా పలు యుద్ధాలు ఆపానంటూ మరోసారి చాటింపు వేసుకున్నారు. ఈ సందర్భంగా అమెరికాకు చెందిన ప్రతి సైనికుడికి ట్రంప్ 1,776 డాలర్ల నగదు బహుమతి ప్రకటించారు. "10 నెలల్లో ఎనిమిది యుద్ధాలు ఆపా. ఇరాన్ అణుముప్పును అడ్డుకున్నా. గాజా యుద్ధం ఆపి.. పశ్చిమాసియాలో తొలిసారి శాంతిని నెలకొల్పా" అని అమెరికా అధ్యక్షుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా టారిఫ్‌ల గురించి స్పందిస్తూ.. అమెరికాలో 18 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు సాధించగలిగామని తెలిపారు. సుంకాల కారణంగానే మిగతా .. 2లో..

### ఢిల్లీలో ఘనంగా కేంద్రమంత్రి

# రామ్మోహన్ పుట్టినరోజు వేడుకలు



**ఢిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పుట్టినరోజు వేడుకలు దిల్లీలో ఘనంగా నిర్వహించారు. తెదేపా పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో కూటమి ఎంపీల సమక్షంలో ఆయన కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీలు కేంద్రమంత్రికి బర్త్‌డే విషెస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, మిగతా .. 2లో..

# 'ఉపాధి' స్థానంలో 'జీ రామ్ జీ'కి లోక్‌సభ ఆమోదం..

### బిల్లు ప్రతులు చించేసిన విపక్ష ఎంపీలు



**ఢిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం' (ఎంజీనరేగా)ను రద్దు చేసి దాని స్థానంలో కొత్త చట్టం తీసుకొచ్చేందుకు ఉద్దేశించిన 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్-గ్రామీణ్' (వీబీ జీ రామ్ జీ) బిల్లుకు లోక్‌సభ మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

# బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డ్

మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్ మాట్లాడారు. అచ్చెన్నాయుడు మాట్లాడుతూ... "ఎకనామిక్ టైమ్స్ సంస్థ సీఎం చంద్రబాబుకు ఈ అవార్డును ప్రకటించడం రాష్ట్రానికి గర్వకారణం. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో అగ్రగామిగా నిలిపేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రికి ప్రజలందరి తరపున అభినందనలు తెలియజేస్తున్నా" అని అన్నారు. ఆర్థిక మంత్రి పయ్యావుల మాట్లాడుతూ..."సీఎం చంద్రబాబుకు ఎకనామిక్ టైమ్స్ 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు ప్రకటించడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఎకనామిక్ టైమ్స్ తమ పత్రికలో పేర్కొన్న హెడ్డింగ్ చదివితేనే గూస్‌బంప్స్ వస్తున్నాయి. ఒకప్పుడు ఈ రాష్ట్రం దాదాగిరిని చూసింది... అభివృద్ధికి దూరమైంది. ఇప్పుడు నాయుడుగిరిని చూస్తోంది... అభివృద్ధి వైపు వేగంగా పరుగులు పెడుతోంది. సంస్కరణలు చేపట్టాలంటే అసాధారణ ధైర్యం అవసరం. అలాంటి ధైర్యం టన్నుల కొద్ది సీఎం చంద్రబాబుకు ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటివరకు 25 కొత్త పాలసీలను ప్రవేశపెట్టింది... ప్రతి రోజూ కొత్తగా ఆలోచించాలని సీఎం ప్రేరణ ఇస్తుంటారు. ముఖ్యమంత్రి ఒక జనరేషన్ ముందే ఆలోచిస్తారు. దేశంలో ఆర్థిక సంస్కరణలను తొలిసారిగా స్వీకరించిన రాష్ట్రంగా అప్పట్లో ఏపీని నిలిపిన ఘనత చంద్రబాబుదే. పవర్ సెక్టార్ రిఫార్మ్స్‌కు శ్రీకారం చుట్టింది కూడా ఆయనే. ముఖ్యమంత్రి ఎప్పుడూ గుర్తింపు కోసం కాకుండా... ప్రజల సంతృప్తి కోసమే పని చేస్తారు. దేశంలో అత్యంత ప్రముఖులతో కూడిన జ్యూరీ ఈ అవార్డును ప్రకటించింది. చంద్రబాబు నాయకత్వంతో కలిసి పని చేస్తున్నందుకు ఎంతో గర్వంగా ఉంది."అని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు.

**సహచరులు, అధికారుల క్రెడిట్‌తోనే అవార్డు : సీఎం చంద్రబాబు**

తనకు అవార్డు దక్కడంపై మంత్రులు, అధికారులు, జిల్లా కలెక్టర్లు అభినందనలు తెలపడంపై సీఎం స్పందించారు. ఈ తరహా అవార్డులు ఎప్పుడూ తాను స్వీకరించలేదని, విదేశీ యూనివర్సిటీలు డాక్టరేట్ ఇస్తామన్నా సున్నితంగా తిరస్కరించానని గుర్తు చేశారు. 'ఈ అవార్డు రావటం వెనుక క్రెడిట్ అంతా నా సహచరులు, అధికారులు, జిల్లా కలెక్టర్లదే. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విషయంలో గతంలో గుజరాత్ మొదటి స్థానంలో నిలిచింది. ఆ తర్వాత ప్రతీ ఏడాదీ ఏపీనే అగ్రస్థానంలో నిలిచింది. ఎన్నిసార్లు నిబంధనలు మార్చినా మనమే నెంబర్ వన్‌గా నిలిచాం. ఇప్పుడు గేర్ మార్చి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా పెట్టుబడులను ఆకర్షిస్తున్నాం. 18 నెలల్లో 25 కొత్త పాలసీలతో పరిశ్రమలను, పెట్టుబడులను తీసుకువస్తున్నాం. ప్రతీ నెలా ఎస్ఐపీసీ, ఎస్ఐపీబీల ద్వారా పెట్టుబడులకు ఆమోదం తెలియచేస్తున్నాం. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పూర్తి సహకారం అందిస్తున్నారు. ఇక కేంద్రం ఇస్తున్న సహకారాన్ని మరిచిపోలేం. గత ప్రభుత్వంలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించగలరా అని చాలా మంది అనుమానాలు వ్యక్తం చేశారు. అయితే రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని చెప్పాం... చేసి చూపిస్తున్నాం. ప్రజలు, పరిశ్రమలు ఏపీని విశ్వసిస్తున్నాయి. దేశంలోని ఏ రాష్ట్రం తీసుకురాని విధంగా పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం ఎస్క్రో ఖాతాను తీసుకువచ్చాం... దీనికి త్వరలోనే మార్గదర్శకాలు జారీ చేస్తాం. లేబర్ కోడ్ గైడ్ లైన్స్ విషయంలోనూ కేంద్రం ఏపీని సంప్రదించింది."అని ముఖ్యమంత్రి వెల్లడించారు. ముఖ్యమంత్రి స్పందనతో కలెక్టర్ల కాన్ఫరెన్స్ చప్పట్లతో మార్మోగింది.

# రచ్చ గెలుస్తున్నాం..

వెంకయ్యనాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్, మాజీ ఎంపీ కావూరి సాంబశివరావు ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, కామినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగానికి భారీ ప్రోత్సాహం

విజయనగరంలో రెండు ఎంఎస్ఎంఈ విస్తరణ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి భారత ప్రభుత్వ ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపిందని ఆయన అన్నారు. ఈ విస్తరణ కేంద్రాల ఏర్పాటు ఆంధ్రప్రదేశ్‌లో ఎంఎస్ఎంఈ అభివృద్ధికి బాటలు వేస్తాయని, ఈ కేంద్రాలు సాంకేతిక సహాయం, నైపుణ్యాభివృద్ధి, ఇంక్యుబేషన్ మరియు కన్సల్టెన్సీ సేవలు వంటి సమగ్ర మద్దతును అందించడం ద్వారా ఎంఎస్ఎంఈ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేస్తాయని తెలియజేశారు. కొత్త సంస్థల ఏర్పాటును ప్రోత్సహించి, స్థానిక ఉపాధిని కూడా సృష్టిస్తాయని తెలిపారు. ఈ చొరవ స్వర్ణ ఆంధ్ర ఏ2047 యొక్క విస్తృత దార్శనికతకు అనుగుణంగా ఉందని మంత్రి శ్రీనివాస్ తెలియజేశారు. ఔత్సాహిక పెట్టుబడిదారులకు సరసమైన ధరలకు భూమి, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవడానికి ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రత్యేక ఎంఎస్ఎంఈ పార్కు అభివృద్ధిని వేగవంతం చేస్తోందని తెలిపారు. ఆవిష్కరణ %ర% రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ స్టార్టప్‌లు, హై-టెక్ సంస్థల సంస్కృతిని పెంపొందించడానికి సహకరిస్తోందని అన్నారు. ఈ చొరవ రాష్ట్రాన్ని ఆవిష్కరణలకు ప్రధాన గమ్యస్థానంగా మార్చడం, గ్రామీణ ఆవిష్కర్తలను ప్రపంచ స్థాయి మార్గదర్శకత్వం మరియు మార్కెట్లతో అనుసంధానించడం లక్ష్యంగా పెట్టుకుందని మంత్రి శ్రీనివాస్ తెలియజేశారు. కొత్త విస్తరణ కేంద్రాలు విశాఖపట్నంలోని ఎంఎస్ఎంఈ టెక్నాలజీ సెంటర్ మార్గదర్శకత్వంలో పనిచేస్తాయని, హై-ఎండ్ స్కిల్లింగ్ సిమ్యులేటర్లు మరియు వర్చువల్ తరగతి గదులలో శిక్షణ అందించటం జరుగుతుందని మంత్రి తెలిపారు. స్థానిక పరిశ్రమలకు అధునాతన యంత్రాలకు అనుసంధానం చేసే అవకాశం కలుగుతుందన్నారు. ఈ విస్తరణ కేంద్రాలకు ఆమోదం దక్కడం పట్ల స్పందించిన ఏపీఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ తమ్మిరెడ్డి శివ శంకర రావు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, "ఇది మన స్థానిక ఎంఎస్ఎంఈలు తమ సామర్థ్యాలను మెరుగుపరుచుకోవడానికి ఒక గొప్ప అవకాశం. ఈ విస్తరణ కేంద్రాలు రాయలసీమ మరియు ఉత్తర కోస్తా ఆంధ్రలోని సూక్ష్మ పరిశ్రమలకు సాంకేతిక అంతరాన్ని పూడ్చి, అవి ప్రపంచ స్థాయిలో పోటీపడేలా చూస్తాయని అన్నారు. పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి డాక్టర్ ఎన్. యువరాజ్ ఈ ఆమోదం యొక్క వ్యూహాత్మక ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. "ఈ కేంద్రాల ఏర్పాటు రాష్ట్ర పారిశ్రామిక ప్రణాళికకు సరిగ్గా సరిపోతుంది. ఉన్నత స్థాయి నైపుణ్యాభివృద్ధి మరియు సాంకేతికత అందుబాటును ఏకీకృతం చేయడం ద్వారా, మేము సాంప్రదాయ పరిశ్రమలు మరియు ఆధునిక సంస్థలు రెండింటికీ మద్దతు ఇచ్చే అనుకూలమైన పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తున్నాము" అని ఆయన అన్నారు. మౌలిక సదుపాయాలు మరియు ఆవిష్కరణలపై దృష్టి పెట్టండి. రాష్ట్రవ్యాప్తంగా మౌలిక సదుపాయాలు, ఆవిష్కరణ సామర్థ్యాలను ఈ శాఖ దూకుడుగా పెంచుతోందని అన్నారు. ఏపీఎంఎస్ఎంఈ అభివృద్ధి మండలి సిఇవో విశ్వ మనోహర్ ఈ ప్రాజెక్టులను నోడల్ ఏజెన్సీ, మెస్సర్స్ ఇర్కాన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌తో సంప్రదించి అమలు చేస్తామని, త్వరలో ఈ విస్తరణ కేంద్రాలు త్వరలో ప్రారంభమౌతాయని ధృవీకరించారు.

# నీళ్లుంటేనే రైతుకు మనః శాంతి

చివరి వర్షపు రోజుకల్లా ఆయా జిల్లాలోని చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా అన్ని రిజర్వాయర్లు, చెరువులన్నీ నీటితో నిండిపోయేలా చూడాలన్నారు. సాధారణంగా జిల్లాల్లో చిన్న రిజర్వాయర్లు, చెరువులు అన్నీ నింపుకోవాలన్నారు. రాష్ట్రంలో మొత్తం 38,400 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులున్నాయని, ఇవన్నీ కూడా నీటితో నిండి ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ఈ ట్యాంకుల్లో 137 టీఎంసీల నీరు అందుబాటులో ఉందన్నారు. సాధారణంగా చెరువులు, కుంటలు వర్షాకాలంలో నిండకపోవడానికి కారణం వాటికి నీళ్లు తీసుకొచ్చే కాలువలు ఆక్రమణలకు గురవ్వడమేనన్నారు. జిల్లాల్లో ఇలా నీటిని తీసుకొచ్చే కాలువల ఆక్రమణలను తొలగించాలని సూచించారు.

మీటరు మట్టం పెరిగితే 745 టీఎంసీల నీరు లభిస్తుందిలి

భూగర్భ జలాల మట్టం పెంచుకోవడం ద్వారా మనం అనుకున్న అందరికీ నీటి భద్రత లక్ష్యాలు సాధించవచ్చని తెలిపారు. 1 మీటరు ఎత్తు భూగర్భ జలాల నీటి మట్టం పెరిగితే దాదాపు 745 టీఎంసీల నీరు అందుబాటులోకి వస్తుందన్నారు. వర్షాకాలం పూర్తయ్యే నాటికి ఆయా జిల్లాలో భూగర్భ జలాల మట్టం 3 మీటర్ల ఎత్తులో ఉండేలా చూసుకోవాలని, మిగిలిన కాలాల్లో ఈ మట్టం 8 మీటర్ల కంటే కిందకు వెళ్లకుండా చూసుకోవాలన్నారు. భూగర్భ జలాల వినియోగం ఎప్పుడూ కూడా 3 నుంచి 8 మీటర్ల మట్టంలోపు మాత్రమే ఉండాలన్నారు. భూగర్భ జలాల మట్టం పెరిగితే నీరు పుష్కలంగా లభిస్తుందని తద్వారా రైతులకు మనఃశాంతి కూడా కలుగుతుందన్నారు. నీళ్లకోసం లోతుగా బోరుబావులు తవ్వితే వాటిలో నీరు తోడే మోటార్లు తరచూ పాడైపోయి రైతులకు అధనపు భారం పడుతుందన్నారు. భూగర్భ జలాల మట్టం పెరగడం ద్వారా విద్యుత్తు వినియోగం కూడా గణనీయంగా ఆదా చేయొచ్చని తెలిపారు. ఒక మీటరు భూగర్భ జలాల మట్టం పెరిగితే దాదాపు 400 మిలియన్ యూనిట్ల విద్యుత్తు వినియోగం ఆదా చేయడానికి అవకాశముంటుందన్నారు.

**నీటి కాలువలు కలుషితం కానివ్వకండి**

సాగు, తాగు నీటి కాలువలు, నీటి వనరులు కాలుష్యకాసారాలు కాకుండా కాపాడాల్సిన బాధ్యత ఆయా జిల్లా కలెక్టర్లపైనే ఉందని సాయిప్రసాద్ అన్నారు. కొన్ని జిల్లాల్లో కొన్ని కాలువలు, నదుల్లో కొంతమంది కాలుష్య కారకమైన వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వదిలేస్తున్నారని, దీనివల్ల పలు కాలువలు పాడైపోతున్నాయని, ఇలా కాలువలు కాలుష్యం బారిన పడకుండా కాపాడాలని ఈ దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**నీటి తీరువాపై అవగాహన కల్పించండి**

నీటి తీరువా (వాటర్ సెస్)ను రైతులు చాలా స్వచ్ఛందంగా చెల్లిస్తున్నారని, ఇప్పటికే గ్రామ సచివాలయలాల ద్వారా రైతులు రూ.90 కోట్లు చెల్లించారని తెలిపారు. ఈ నిధులు ఆయా జిల్లాల్లో సాగునీటి వనరుల నిర్వహణకు ఖర్చు చేస్తామన్నారు. రైతులు స్వచ్ఛందంగా నీటి తీరువా చెల్లించేలా గ్రామ స్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని, నీటి తీరువా చెల్లించడం వల్ల వారికి సాగునీటి పరంగా కలబోయే ప్రయోజనాల గురించి వివరించాలన్నారు.

# నాకెంతో ఇష్టం : డొనాల్డ్ ట్రంప్

ఇదంతా సాధ్యమైందన్నారు. 'టారిఫ్' అనే పదం తనకు చాలా ఇష్టమని, అనేక దశాబ్దాల పాటు ఇతర దేశాలు అమెరికాకు వ్యతిరేకంగా దీన్ని వినియోగించాయన్నారు. ఇకపై అది కుదరదని వ్యాఖ్యానించారు. అమెరికాలో తయారుచేసే వాటికి సుంకాలు ఉండవనే కారణంతో అనేక కంపెనీలు దేశానికి తిరిగి వస్తున్నాయన్నారు. ఇక, క్రిస్మస్ సందర్భంగా ప్రతి అమెరికన్ సైనికుడికి 1,776 డాలర్ల నగదు బహుమతి ఇవ్వనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. సాయుధ దళాల సేవ, త్యాగాలకు గుర్తుగా.. దీనికి 'వారియర్ డివిడెండ్'గా పేర్కొన్నారు. 1.45 మిలియన్‌లకు పైగా ఉన్న సైనిక సిబ్బందికి క్రిస్మస్‌కు ముందే దీన్ని అందించనున్నట్లు తెలిపారు.

# జోగి రమేశ్ సోదరులకు దక్కని ఊరట

చేసింది. నేటితో రిమాండ్ ముగియనుండటంతో జోగి రమేశ్, జోగి రాము సహా 13 మంది నిందితులను అధికారులు కోర్టుకు తీసుకొచ్చారు. ఈనెల 31 వరకు నిందితులకు న్యాయస్థానం రిమాండ్ పొడిగించింది.

# దర్యాప్తులో భారత బృందం..

తెలుస్తోంది. ఈ మేరకు మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఉగ్రదాడి నిందితుల్లో ఒకరైన సాజిద్ భారత పాస్‌పోర్టును కలిగి ఉండటంతో పాటు నాలుగేళ్ల క్రితం అతడు ఇక్కడికి వచ్చినట్లు తెలంగాణ డీజీపీ కార్యాలయం పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే దర్యాప్తులో భాగం కావాలని భారత్ భావిస్తోందని అధికార వర్గాలు తెలిపాయి. ఈ దర్యాప్తు బృందంలో రాష్ట్ర పోలీసు విభాగాలు, కేంద్ర నిఘా సంస్థలకు చెందిన అధికారులు ఉంటారని వెల్లడించాయి. యూదులను లక్ష్యంగా చేసుకొని హింసకు పాల్పడిన వ్యక్తి నేపథ్యం, చేసిన ప్రయాణాల గురించి తెలుసుకునేందుకు ఆస్ట్రేలియా అధికారులతో కలిసి పని చేయనున్నట్లు తెలిపాయి. నాలుగేళ్ల క్రితం నిందితుడు తన తల్లిని కలిసేందుకు చేసిన భారత పర్యటనపై కూడా దృష్టిసారించనున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. భారత్‌కు వచ్చిన ఉద్దేశం, వెళ్లిన ప్రదేశాలు, కలిసిన వ్యక్తుల గురించి దర్యాప్తు బృందం తెలుసుకోనుందట. నిందితుడికి ఉగ్రవాద సంస్థలతో ఎలాంటి సంబంధాలు ఉన్నాయనే దానిపైనా దృష్టి సారించినట్లు సమాచారం. భారత్‌లో అతడికున్న పరిచయాలు, స్లీపర్ సెల్స్ ఎవరినైనా నియమించాడా అనే కోణంలో కూడా విచారణ జరపనున్నట్లు తెలుస్తోంది. అక్రమ్‌కు సంబంధించిన ఆన్‌లైన్ కార్యకలాపాలు, ఆర్థిక లావాదేవీలపై భారత దర్యాప్తు ఏజెన్సీలు ఇప్పటికే దృష్టిపెట్టాయి. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగానే ఈ దర్యాప్తులో పాల్గొనడం అవసరమని అధికార వర్గాలు తెలిపాయి. సిడ్నీలోని బోండీ బీచ్‌లో ఆదివారం యూదులు 'హనుక్కా ఉత్సవం చేసుకుంటుండగా ఈ ఉగ్రదాడి జరిగిన సంగతి తెలిసిందే. సాజిద్ అక్రమ్, అతడి కుమారుడు నవీద్ అక్రమ్‌లు విచక్షణారహితంగా కాల్పులకు పాల్పడ్డారు. ఈ సమాచారమందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని ఎదురుకాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో సాజిద్ హతమవగా.. నవీద్‌ను అదుపులోకి తీసుకున్నారు. వీరికి ఉగ్రవాద సంస్థ ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా(ఐసిస్)తో సంబంధాలున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో 15 మంది ప్రాణాలు కోల్పోయారు.

# రామ్మోహన్ పుట్టినరోజు వేడుకలు

వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, సీఎం రమేశ్, మాగుంట శ్రీనివాసులురెడ్డి, బైరెడ్డి శబరి, శ్రీభరత్, కేశినేని చిన్ని, హరీశ్, అంబికా లక్ష్మీనారాయణ, బీకే పార్థసారథి, బాలశౌరి తదితరులు పాల్గొన్నారు.

# 'ఉపాధి' స్థానంలో 'జీ రామ్ జీ'కి లోక్‌సభ ఆమోదం..

గురువారం ఆమోదం తెలిపింది. ఈ బిల్లుపై చర్చ సందర్భంగా విపక్షాలు పెద్దఎత్తున నిరసన వ్యక్తంచేశాయి. వారి ఆందోళన నడుమ స్పీకర్ ఓటింగ్ నిర్వహించగా.. బిల్లుకు ఆమోదం లభించింది. ఈ సమయంలో విపక్ష ఎంపీలు వెల్‌లోకి వచ్చి నిరసన చేపట్టాయి. కొందరు ప్రతిపక్ష నేతలు 'వీబీ జీ రామ్ జీ' బిల్లు ప్రతులను చించి విసిరేశారు. ఈ గందరగోళం నేపథ్యంలో లోక్‌సభ శుక్రవారానికి వాయిదా పడింది. అంతకుముందు బిల్లుపై చర్చ సందర్భంగా విపక్షాల ఆరోపణలకు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ బదులిచ్చారు. మహాత్మాగాంధీ సిద్ధాంతాలకు అనుగుణంగానే మోదీ ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందన్నారు. "బాపూ సిద్ధాంతాలను కాంగ్రెస్ సర్కారు చంపేసింది. కానీ, ఎన్డీయే ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తోంది. పీఎం ఆవాస్ యోజన, ఉజ్వల యోజన, స్వచ్ఛభారత్ మిషన్, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలతో గాంధీజీ కలలను మేం సాకారం చేస్తున్నాం" అని తెలిపారు.

**ఎన్నికల కోసమే గాంధీ పేరు చేర్చి..**

ఈ సందర్భంగా గత కాంగ్రెస్ పాలనపై ఆయన విరుచుకుపడ్డారు. "తొలుత ఉపాధి హామీ పథకానికి NREGA అనే పేరు ఉండేది. ఆ తర్వాత 2009లో లోక్‌సభ ఎన్నికల సమయంలో ఓటర్లను ఆకర్షించేందుకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకానికి మహాత్మాగాంధీ పేరు చేర్చింది. అంతేకాదు.. వారి హయాంలో ఈ పథకం అమలులో అనేక లోటుపాట్లు చోటుచేసుకున్నాయి. కూలీలపై ఎక్కువ ఖర్చు చేసి.. మెటీరియల్ కొనుగోలుకు తక్కువ వెచ్చించారు" అని చౌహన్ మండిపడ్డారు. పేరు మార్పుపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ విమర్శలను ప్రస్తావిస్తూ.. గతంలోనే అనేక పథకాలకు కాంగ్రెస్ గాంధీ-నెహ్రూ పేర్లు పెట్టిన విషయాన్ని గుర్తుచేశారు. పల్లె ప్రాంత నిరుపేదలకు ఉపాధి కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, గ్రామీణ ప్రాంతాల్లో సుస్థిర ఆస్తుల కల్పన, వనరుల ఉత్పాదకత, అభివృద్ధి లక్ష్యాలుగా దాదాపు రెండు దశాబ్దాల కిందట 'ఎన్ఆర్ఈజీఏ' చట్టాన్ని 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చింది. తర్వాత 2009లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంగా పేరు మార్చారు.

## ఎముకలు కొరికే చలిలో

# నాలుగు రోజుల పసిపాప

### అటవీ ప్రాంతంలో వదిలి వెళ్లిన వైనం..



**కదిరి, విశ్వం వాయిస్ న్యూస్ :** పాపం పసిపాప.. భూమ్మీద పుట్టిన మూడు రోజులకే తల్లిదండ్రులకు బరువైందేమో ఆ పసికందుకే మాటలు వస్తే ఎముకలు కొరికే చలిలో రోడ్డు పక్కన నన్ను వదిలి వెళ్ళడానికి చేతులెల వచ్చాయని నిలదీస్తుందేమో..రోడ్డు పక్కన నాలుగు రోజుల పసికందును వదిలేసి వెళ్లిన ఘటన శ్రీ సత్యసాయి జిల్లా కదిరి రూరల్ మండలం కాలసముద్రం సమీపంలోని అటవీ అతిథి గృహం వద్ద గుర్తు తెలియని వ్యక్తులు వదిలి వెళ్లిన ఘటన చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల మేరకు పాప ఏడుపును విన్న స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు ఐసిడిఎస్ సిబ్బంది అక్కడికి చేరుకొని పసికందును కదిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో చిన్న పిల్లల వైద్యులు పరీక్షించి పాప ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపారు అయితే చిన్నారి ఎడమ చేతికి నాలుగు వేళ్లు లేనట్లు వైద్యులు గుర్తించారు. చిన్నారని వదిలి వెళ్ళడానికి ప్రధాన కారణం ఆ పాప చేతికి నాలుగు వేళ్ళు లేకపోవడం అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. లేక ఆడబిడ్డ అనే వదిలి వెళ్ళారా అన్న మాటలు వినిపిస్తున్నాయి. పై ఐసిడిఎస్ సూపర్వైజర్ ఫిర్యాదు మేరకు కదిరి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## విశాఖపట్నంలో వండర్‌లా, తిరుపతిలో ఇమాజికా వరల్డ్ వంటి

# పెద్ద థీమ్ పార్కులు

### ఆర్థిక అభివృద్ధికి టూరిజంకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్న సీఎం

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** శ్రీ అజయ్ జైన్, ప్రిన్సిపల్ సెక్రటరీ, టూరిజం శాఖ, బుధవారం జరిగిన 4.5వ కలెక్టర్ల సమావేశంలో టూరిజం రంగం పై సమగ్ర వివరణ అందించారు. దేశంలోని ప్రధాన థీమ్ పార్క్ నిర్వాహకులను ఆకర్షించడంలో రాష్ట్రం సాధించిన విజయాన్ని హైలైట్ చేస్తూ, ఆంధ్రప్రదేశ్‌ను ప్రముఖ టూరిస్ట్ గమ్యస్థానంగా తీర్చిదిద్దే ప్రతిష్టాత్మక ప్రణాళికలను వివరించారు. భారతదేశంలోని ప్రముఖ వినోద కేంద్రాలైన వండర్‌లా అమ్యూజ్‌మెంట్ పార్క్‌ను విశాఖపట్నంలో, ఇమాజికా వరల్డ్‌ను తిరుపతిలో విజయవంతంగా ఆకర్షించామని శ్రీ అజయ్ జైన్ ప్రకటించారు. భారతదేశంలోని అతిపెద్ద మరియు అత్యంత ప్రజాదరణ పొందిన థీమ్ పార్క్ చైన్‌లలో ఒకటైన వండర్‌లాకు విశాఖపట్నంలో 50 ఎకరాల భూమి అవసరం. ప్రపంచ స్థాయి వినోద సదుపాయాలకు పేరుగాంచిన ఇమాజికా వరల్డ్ తిరుపతిలో 20 ఎకరాల అవసరం ఉందని వెల్లడించారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు రెండు ప్రాంతాల్లో టూరిజం మౌలిక సదుపాయాలను గణనీయంగా పెంచుతాయని, గణనీయమైన ఉద్యోగావకాశాలు సృష్టిస్తాయని అంచనా. అయితే, టూరిజం ప్రాజెక్టులకు భూమి కేటాయింపుపై ప్రిన్సిపల్ సెక్రటరీ ఒక కీలక సమస్యను లేవదేశారు. తగిన భూమిని గుర్తించి పారిశ్రామికవేత్తలకు తెలియజేసిన తర్వాత, అదే భూమి ఇప్పటికే ఇతర శాఖలకు కేటాయించబడిందని తెలిసిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. "టూరిజం ప్రాజెక్టుల సామర్థ్యం ఆధారంగా, టూరిజం శాఖకు ప్రాధాన్యతతో భూమి కేటాయించాలి. భూమిని గుర్తించి పారిశ్రామికవేత్తలకు తెలియజేసిన తర్వాత, అదే భూమి మరో శాఖకు కేటాయించబడిందని తెలుసుకునే పరిస్థితులు ఎదురవుతున్నాయి" అని శ్రీ అజయ్ జైన్ చెప్పారు. ఈ సమస్యను గురించి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ టూరిజంను రాష్ట్ర మొదటి ప్రాధాన్యత రంగంగా ప్రకటించారు. "టూరిజంకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి, తర్వాత కి. మొదట బస చేయడానికి, తర్వాత పని చేయడానికి. హొటళ్లకు ప్రాధాన్యత ఇవ్వడం పెద్ద గేమ్ చేంజర్" అని ముఖ్యమంత్రి తెలిపారు, రాష్ట్ర అభివృద్ధి వ్యూహంలో ఆతిథ్య మౌలిక సదుపాయాల ప్రాథమిక ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఇటీవల జరిగిన ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో టూరిజం శాఖ మొత్తం 26 జిల్లాల్లో ?28,977 కోట్ల విలువైన 209 అవగాహనా ఒప్పందాలు సంతకం చేసిందని శ్రీ అజయ్ జైన్ ఆసక్తికర గణాంకాలు అందించారు. ఇవి రాష్ట్రం అంతటా టూరిజం మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంలో విస్తృత ఆసక్తిని చూపిస్తుంది, విశాఖపట్నం ?11,092 కోట్ల విలువైన 66 ప్రతిపాదనలతో ముందు ఉంది, తిరుపతి ?5,321 కోట్ల విలువైన 27 ప్రతిపాదనలతో రెండో స్థానంలో ఉంది, గుంటూరు (అమరావతితో కలిపి) ?3,960 కోట్ల విలువైన 17 ప్రతిపాదనలతో ఉంది. ఇప్పటికే 27 ప్రాజెక్టులు మొదలయ్యాయని, మొత్తం ?5,820 కోట్ల పెట్టుబడిని సూచిస్తున్నాయని ప్రిన్సిపల్ సెక్రటరీ హైలైట్ చేశారు. ఈ ప్రాజెక్టులు రాష్ట్రం అంతటా 4,597 హొటల్ గదులను జోడించనున్నాయి మరియు 10,645 మందికి ప్రత్యక్షంగా మరియు 18,030 మందికి పరోక్షంగా ఉద్యోగాలు సృష్టిస్తాయి. విశాఖపట్నం ?2,916.47 కోట్ల పెట్టుబడితో 1,880 గదులు జోడించే 9 హొటళ్లతో మొదలైన ప్రాజెక్టులలో ముందు ఉంది, తిరుపతి ?1,123 కోట్ల విలువైన 1,003 గదులు జోడించే 6 ప్రాజెక్టులతో తర్వాత ఉంది. ముఖ్యంగా, తీరప్రాంత గమ్యస్థానాలు గణనీయమైన పెట్టుబడిని ఆకర్షించాయి, బాపట్ల (సూర్యలంక, చిరాల మరియు రామపురంతో కలిపి) ?1,761 కోట్ల విలువైన 20 ప్రతిపాదనలను పొందింది. కొండప్రాంత క్లస్టర్ అయిన అల్లూరి సీతారామరాజు జిల్లా (అనంతగిరితో కలిపి) ?868 కోట్ల విలువైన 8 ప్రతిపాదనలను ఆకర్షించగా, వై.ఎస్.ఆర్. కడపలోని చారిత్రక ప్రదేశం గండికోట ?643 కోట్ల విలువైన 14 ప్రతిపాదనలను ఆకర్షించింది. అమరావతిలో (గుంటూరుతో కలిపి) మొదలైన ప్రాజెక్టులు 891 గదులతో 6 హొటళ్లను కలిగి ఉన్నాయి, ?884.59 కోట్ల పెట్టుబడిని సూచిస్తూ 1,675 ప్రత్యక్ష ఉద్యోగాలను వాగ్దానం చేస్తున్నాయి. వై.ఎస్.ఆర్. కడప జిల్లాలోని వ్యూహాత్మక గండికోట ప్రాజెక్ట్ ?250 కోట్ల పెట్టుబడితో 120 గదులను కలిగి ఉంది, 150 ప్రత్యక్ష మరియు 1,350 పరోక్ష ఉద్యోగావకాశాలను సృష్టిస్తుందని అంచనా. భూమి కేటాయింపు మరియు ప్రాజెక్ట్ అమలును వేగవంతం చేయడానికి జిల్లా కలెక్టర్లతో కలిసి పని చేస్తామని ప్రిన్సిపల్ సెక్రటరీ చెప్పారు.

## పేపరుమిల్లు కో-ఆపరేటివ్ సొసైటీ సభ్యులకు న్యాయం చేయాలి



**మా డిపాజిట్ల సొమ్ముకు యాజమాన్యం భద్రత కల్పించాలి - మాకు న్యాయం జరిగేలా చూడాలి**

**రుణాలు తీసుకున్న సభ్యుల నుండి రికవరీ చేయాలి - డిపాజిట్ సభ్యుల వినతి**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీ పేపరుమిల్లు మల్టీ పర్పస్ కో-ఆపరేటివ్ సొసైటీలో డిపాజిట్ చేసిన తమ డిపాజిట్లకు మిల్లు యాజమాన్యం న్యాయం చేయాలని సొసైటీలో డిపాజిట్ చేసిన మిల్లు రిటైర్డ్ ఉద్యోగుల వెలేూర్ అసోసియేషన్ సభ్యులు విజ్ఞప్తి చేశారు.స్థానిక ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు మద్దాడిసోమరాజు, పి.ఉమామహేశ్వరరావు, కె.లచ్చిరాజు తదితరులు మాట్లాడారు. ఈ సొసైటీలో తామంతా డిపాజిట్ చేసుకున్న సొమ్ముకు కొంతకాలంగా నెలనెలా వడ్డీ కూడా ఇవ్వడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.తమకు పెన్షన్ తక్కువగా వస్తుందని,ఈ డిపాజిట్లపై వచ్చే వడ్డీ డబ్బు తమ కుటుంబ పోషణకు ఉపయోగ పడుతుందని అది సక్రమంగా ఇవ్వకపోవడం తో ఇబ్బంది పడుతున్నామ ని వారు ఆవేదన చెందారు. సొసైటీలో సుమారు రూ4 కోట్ల డిపాజిట్లు ఉంటే అందులో పాలకవర్గం రూ.2.5 కోట్లవరకు అవకతవకలకు పాల్పడిందని వారు ఆరోపించారు. యాజమాన్యం వెంటనే జోక్యం చేసుకుని అవకతవకలకు పాల్పడిన పాలకవర్గ సభ్యులపై చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ డిపాజిట్లను ఉద్యోగులకు రుణాలుగా ఇస్తారని ఇలా రుణాలు తీసుకున్న ఉద్యోగులు ఉద్యోగ విరమణ చేసి వెళ్ళి పోతున్నారని,వారు తీసుకున్న రుణాలను యాజమాన్యం రికవరీ చేయాలని వారు కోరారు.ఈ సొసైటీలో 120 మంది సభ్యులు ఉంటారని ఒక్కొక్కరూ రూ.2 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు డిపాజిట్లు చేశారని,వాటిపై నెలనెలా వడ్డీ ఇవ్వాలని వారంతా కోరారు.సొసైటీకి ఎన్నుకున్న పాలకవర్గం డిపాజిట్ల సొమ్ములో అవకతవకలకు పాల్పడ్డారని వారు ఆరోపించారు.సుమారు రూ.2.5 కోట్ల వరకు పాలకవర్గం ఫ్రాడ్ చేసిందని దీనివల్ల తమకు వడ్డీ సక్రమంగా చెల్లించడం లేదని సోమరాజు, ఉమామహేశ్వరరావు, లచ్చరాజు ఆవేదన వ్యక్తం చేశారు. పేపరుమిల్లు యాజమాన్యం వెంటనే జోక్యం చేసుకుని అవకతవకలకు పాల్పడిన పాలకవర్గ సభ్యులపై చర్య తీసుకొని తమకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.తోటి కార్మిక సోదరులు తమకు న్యాయం చేయాలని,అలాగే కలెక్టర్, ఎమ్మెల్యే కలుగజేసుకుని మాకు న్యాయం జరిగేల చేయాలని కోరారు. మిల్లు మేనేజ్మెంట్ జోక్యం చేసుకుని తమకు న్యాయం జరిగే వరకూ, తమ డిపాజిట్ సొమ్ము తిరిగి చెల్లించేవరకు డిపాజిట్ దారులను కాపాడి సొసైటీని రన్ చేయాలని సోమరాజు ఉమామహేశ్వరరావు కోరారు. సొసైటీ నుంచి లోన్ తీసుకున్న కార్మికుల జీతం నుండి ఆ సొమ్మును రికవరి చేసి తమకు న్యాయం చేయాలని,లోన్ తీసుకున్న సభ్యులు తమ మీద దయవుంచి సొసైటికి లోన్ కట్టాలని వారు కోరారు. విలేకరుల సమావేశంలో కె.ఆంజనేయులు, పి.సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రలో మహిళలకు, బాలికలకు రక్షణ ఏది..?



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజల సంక్షేమం, మహిళలకు బాలికలకు రక్షణ ఏది? పాలనా వ్యవస్థ నిర్వీర్యం చేసిన కూటమి ప్రభుత్వం... అని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిటీ మహిళా విభాగం అధ్యక్షురాలు పోలు విజయలక్ష్మి, రాష్ట్ర బీసీ మహిళా నాయకురాలు కోర్నని అను యాదవ్, వాలంటరీవింగ్ అధ్యక్షురాలు అనంతలక్ష్మీ, పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా విజయ లక్ష్మి,అను యాదవ్, అనంతలక్ష్మీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు పూర్తి అవుతుంది పాలనా వ్యవస్థ అస్తవ్యస్తం ప్రజల మహిళల ప్రాణ,మాన రక్షణ కరువు రోజుకో ఘటన వారంలో రెండు ఘటనలు ఒకటి ప్రభుత్వ ఆసుపత్రిలో 20 సంవత్సరాల బాలింత వైద్యుల నిర్లక్ష్యం వలన ప్రాణం కోల్పోతే నిన్న బీసీ హాస్టల్ మైనర్ బాలికపై అత్యాచారం,నిన్నటి ఘటనలో అసలు ప్రభుత్వ బీసీ బాలికల హాస్టల్ నుండి ఆ బాలిక బయటకు ఎలా వెళ్లింది వార్డెన్ మరియు సిబ్బంది ఏమి చేస్తునట్టు! అసలు ప్రభుత్వ ఉద్యోగులు తమ విధులను నిర్వర్తిస్తున్నారా లేక నిద్రపోతున్నారా! రాజమండ్రి సిటీ లో శాంతి భద్రత లు అసలు ఉన్నాయా ! లేక యంత్రాంగం చోద్యం చూస్తున్నారా? మహిళల భద్రత కరువయ్యింది ఈ కూటమి ప్రభుత్వ పాలనలో!ప్రతీ రోజూ పేపర్లలో ఏదో ఒక వార్త చైన్ స్నాచింగ్, కిడ్నాప్, మానభంగాలు, హత్యలు ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమే కారణం.. మంత్రి లోకేష్ పర్యటన నేడు రాజమండ్రి సిటీ లో ఉందట దేనికి వస్తున్నట్టు ఇక్కడ రాక్షస పాలన చూడటానికా! అసమర్థ శాసనసభ్యుని పరిపాలన చూడటానికా! మందు మాఫియా, ఇసుక మాఫియా, సెటిల్మెంట్లు, బ్లేడ్ బ్యాచ్లు, గంజాయి బ్యాచ్లు, అసలు పట్టించుకునే నాధుడు లేదు! ప్రశ్నిస్తే కేసులు, అడిగితే అరెస్టులు, నిరంకుశ పరిపాలన అసలు సిటీ శాసన సభ్యుడు పరిపాలన కోసం ఎంత చెప్పినా తక్కువే అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శి వట్టికుటి కృష్ణవేణి, మాజీ గాండ్ల తెలికుల కార్పొరేషన్ చైర్మన్ సంకీస భవానీ ప్రియ,మాజీ కార్పొరేటర్ కాటం ప్రియాంక,కుమారి, విజయకుమారి పాల్గొన్నారు.

## విద్యతోనే ఉన్నత శిఖరాల్ని అధిరోహించవచ్చు




**బండారు పౌండేషన్ చైర్మన్ శ్రీదేవి**

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** విద్యతోనే ఉన్నత శిఖరాల్ని అధిరోహించవ్చని, విద్యార్థులు ఆదిశగా కష్టపడి చదువుకుని తల్లితండ్రులకు, పుట్టిపెరిగిన ఊరుకు మంచి పేరును తీసుకురావాలని ప్రముఖ సామాజిక సేవకురాలు, బండారు ఫౌండేషన్ చైర్మన్ బండారు శ్రీదేవి అన్నారు. అల్లవరం మండలం గోడి గురుకుల బాలుర పాఠశాలలో ఐదో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు అత్యుత్తమ స్థాయి మార్కులు సాధించిన విద్యార్థులకు గురువారం నగదు బహుమతులు, ప్రోత్సహకాలు బండారు శ్రీదేవి అందించారు. గ్రామ సర్పంచ్ తోట శ్రీదేవి నరసింహారావు సమక్షంలో ప్రిన్సిపాల్ నక్కా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో శ్రీదేవి మాట్లాడుతూ తన తండ్రి దివంగత బండారు రంగప్రసాద్ పేరున పదిహేనేళ్ల క్రితం నుంచి ప్రతీ ఏటా పలు సేవాకార్యక్రమాలతోపాటు సాంఘిక సంక్షేమశాఖ పాఠశాలల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ప్రతి ఏటా నగదు ప్రోత్సహకాలు అందజేస్తున్నామని, ఈ ఏడాది కూడా ఐదో తరగతి నుంచి ఇంటర్ వరకు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సహకాలు అందించామని తెలిపారు. అదేవిధంగా సర్పంచ్ మాట్లాడుతూ తమ గ్రామంలో ఉన్న బాలుర, బాలికల గురుకుల పాఠశాలలకు ప్రతీ ఏటా విద్యార్థులకు పలు బహుమతులు అందజేస్తూ ప్రోత్సహిస్తోన్న శ్రీదేవికు కృతజ్ఞతలు తెలిపారు. తన తండ్రి పేరుతో తన భర్త సహకారంతో పలు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీదేవి అభినందనలు చెప్పారు. బాలుర గురుకుల పాఠశాలలో విద్యుత్తు లేని సమయంలో చదువుకునేందుకు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని బండారు శ్రీదేవి దృష్టికి స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తీసుకురావడంతో స్పందించిన శ్రీదేవి ఇన్వర్టర్ బ్యాటరీలు కొనిస్తానని విద్యార్థుల సమక్షంలో వారికి హామీ ఇచ్చారు. దీంతో విద్యార్థులు కరతాళ ధ్వనులతో కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శ్రీదేవిని, సర్పంచ్ శ్రీదేవి నరసింహారావు దంపతులకు స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం భుజంగరావు, హెల్త్ సూపర్ వైజర్ పి.నాగేశ్వర రావు, అధ్యాపకులు కడలి నాగరాజు, వడ్డి వెంకటేష్, దాసరి సూర్యనారాయణ, బి హెచ్ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## నీటి పన్నులు కడుతున్నాం.. నీళ్లు మాత్రం రావట్లేదు..



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం మునిసిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో చెత్త సేకరణ, పారిశుధ్యం సరిగా జరగకపోవడంతో పాటు తాగునీరు కూడా రావడం లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈవిషయంపై 9వ వార్డు ప్రజలు, వార్డు కౌన్సిలర్ గొలకోటి విజయలక్ష్మి తో కలిసి గురువారం అమలాపురం మునిసిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. వార్డులో చెత్త తీసే టిప్పర్ వాహనం మూడు లేదా నాలుగు రోజులకు ఒకసారి మాత్రమే వస్తోందని తెలిపారు. సిబ్బంది, వాహనాలు ఉన్నప్పటికీ పనులు సరిగా జరగడం లేదని ఆరోపించారు. అలాగే ప్రతి ఇంటికి కుళాయి ఉన్నా, నీటి పన్నులు సక్రమంగా చెల్లిస్తున్నా, గత కొన్ని సంవత్సరాలుగా కుళాయి నుండి తాగునీరు రావడం లేదని వాపోతున్నారు. ఈ సమస్యపై అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించినా ఉపయోగం లేకపోయిందని వాపోయారు.వార్డు కౌన్సిలర్ విజయలక్ష్మి కౌన్సిల్ సమావేశాల్లో ఈ సమస్యను పలుమార్లు చెప్పినప్పటికీ, ఇప్పటివరకు పరిష్కారం దొరకలేదని, ఈ సమస్యలపై కమిషనర్ తక్షణం స్పందించి చెత్త సేకరణను రోజూ జరిగేలా చేయాలని, తాగునీటి సరఫరాను తక్షణమే ప్రారంభించాలని 9వ వార్డు ప్రజలు విన్నవించారు.

## చైతన్య స్కూలులో రోడ్ సేఫ్టీపై అవగాహన సదస్సు

**కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ సిఐ వీరబాబు**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం పట్టణంలోని శ్రీ చైతన్య స్కూలు నందు విద్యార్థులకు రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతపై పట్టణ సీఐ పి.వీరబాబు విద్యార్థులకు సవివరంగా వివరించారు. ఈ సందరరేగా హెల్మెట్ తప్పనిసరిగా ధరించాల్సిన అవసరం, అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం ఎంత ప్రమాదకరమో ఉదాహరణలతో వివరించారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ, భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా మారాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్సై ఎన్.కిషోర్ బాబు పాల్గొని విద్యార్థులకు అవసరమైన సూచనలు చేశారు. కార్యక్రమానికి పాఠశాల యాజమాన్యం పూర్తి సహకారం అందించడంతో పాటు, విద్యార్థులు ఆసక్తితో పాల్గొన్నారు.



అంగన్వాడీ కేంద్రాలలో అటెండెన్స్ నమోదు,ఫీల్డ్ సర్వే,స్టాక్స్ ఆన్లైన్ చేయడం కోసం అంగన్వాడీ సూపర్వైజర్స్, టీచర్స్ కి కూటమి ప్రభుత్వం మంజూరు చేసిన “5జి మొబైల్స్” ను అమలాపురం క్యాంపు కార్యాలయం నందు పంపిణి చేసిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు

భక్తుల సౌకర్యార్థం తైలాభిషేక మండపం నిర్మాణానికి

## రూ.3 కోట్లు పుష్కర నిధులు మంజూరు

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర (శనేశ్వర) స్వామి వారి దేవస్థానమునకు భక్తుల సౌకర్యార్థం తైలాభిషేక మండపం నిర్మాణానికి రూ.3 కోట్లు పుష్కర నిధులు మంజూరు చేయుటకు కృషి చేసిన మన ప్రియతమ కొత్తపేట నియోజకవర్గ శాసన సభ్యులు బండారు సత్యానందరరావుకి దేవస్థానం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు దారపురెడ్డి సురేష్ బాబు, సహాయ కమీషనరు, కార్యనిర్వహ ణాధికారి, ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చక స్వాములు, వేదపం డితులు, మరియు సిబ్బంది తెలియజేశారు.

పాడి రైతులు సీజనల్ వ్యాధుల పట్ల

## అప్రమత్తంగా ఉండాలి

**పశు వైద్య శిబిరాలను సద్వినియోగించుకోండి : డాక్టర్ ఎం.బిందు**



**రాయవరం, లొల్ల, విశ్వం వాయిస్ న్యూస్ :** లోల్ల గ్రామంలో గురువారం మాచవరం పశు వైద్యాధికారిణి డాక్టర్ ఎం.బిందు ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ క్యాంపును లొల్ల సర్పంచ్ చాట్రాతి జానకి రాంబాబు, ఎంపీటీసీ వైట్ల సతీష్‌లు కలిసి ప్రారంభించారు. ఈ క్యాంపులో చెల్లూరు పశు వైద్య అధికారి డా పి విజయ్ పశువులను పరీక్షించి తగు శాస్త్ర చికిత్సలు చేశారు. ఈ క్యాంపు నందు 44 పశువులను పరీక్షించి మినరల్ మిక్చర్లు, లివర్ టానిక్లు, లేగ దూడలకు నట్టల నివారణ మందులు, మినరల్ బ్లాక్సు పంపిణీ చేశారు. పశు వైద్యాధికారిణి డా.ఎమ్.బిందు సీజనల్ వ్యాధులు, నివారణ చర్యలు గురించి క్లుప్తంగా రైతులకు వివరించారు. రైతులు ఈ క్యాంపులను సద్వినియోగించుకోవాలన్నారు. ఈ క్యాంపులో లక్ష్మి జె వి ఓ, యానిమల్ హస్బండ్రీ అసిస్టెంట్‌లు హారిక, నాగదుర్గ,శివ నాగ సాయి పాల్గొన్నారు.

స్కూల్ సమీప రోడ్లపై

## స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయండి

**పాఠశాల ఉపాధ్యాయులు**



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట పురపాలక సంఘ పరిధిలో గల పాఠశాలల ఉపాధ్యాయులు గురువారం సాయంత్రం మున్సిపల్ కమీషనరు టి.వి.రంగారావు చాంబర్లో సమావేశమయ్యారు.పట్టణ పరిధిలో గల పాఠశాలల వద్ద మోటార్ వాహనముల రద్దీ ద ృష్ట్యా వాహనములు అతివేగముగా వెళుృచున్నందున విద్యార్థులు ప్రమాదాలకు గురవుతున్నారని పాఠశాలల సమీపములో గల రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరారు. దానికి కమిషనర్ సానుకూలంగా స్పందించి పరిశీలిస్తారన్నారు. గతంలో పలు ప్రైవేటు విద్యాసంస్థల వారు ఏర్పాటుచేసిన స్పీడ్ బ్రేకర్లు నాసి రకంగా ఉండుటచే కొంతకాలం గడిచేసరికి అవి ధ్వంసమై వాటికి అమర్చిన ఇనప గుండు మేకులు పైకి రావడంతో వాహనదారులకు, పాథచారులకు చాలా ఇబ్బందికరంగా ఉండేది కావున గత అనుభవాలను ద ృష్టిలో ఉంచుకుని నిర్మాణము జరిపితే సురక్షితంగా ఉంటుందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.అనంతరం మున్సిపల్ కమీషనరు టి.వి.రంగారావు పాఠశాలల ఉపాధ్యాయులతో మాట్లాడుతూ వచ్చే ఆదివారం నుండి ప్రతి పాఠశాలలలో హ్యాపీ సండే కార్యక్రమములు నిర్వహించి పిల్లలకు ఆహ్లాదకరమైన పండుగ వాతావరణము నెలకొల్పుటకు చర్యలు తీసుకోనవలసినదిగా కోరారు.ఈ సమావేశము పాఠశాలల ఉపాధ్యాయలు,శానిటరీ ఇన్స్పెక్టర్ ముత్యాల సత్తిరాజు , సీనియర్ అసిస్టెంట్ వి.శ్రీనివాసారావు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పరామర్శలు



**మండపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట పట్టణం, కపిలేశ్వరపురం మండలాలలో ఇటీవల మరణించిన పలువురి కుటుంబ సభ్యులను గురువారం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పరామర్శించారు. మండపేట పట్టణం 13వ వార్డులో గనిశెట్టి నాగమణి, 17వ వార్డులో రిమ్మలపూడి సుబ్బారావు, దుగ్గిరాల సరస్వతి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కపిలేశ్వరపురం మండలం, అంగర గ్రామంలో మీసాల మహాలక్ష్మి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ పరామర్శలలో పుత్సల శ్రీనివాస్, త్రిపురశెట్టి నాని, షేక్ కరీం సాహెబ్, మత్సా గంగరాజు, బండారు కొండయ్య, కట్టా నాగేంద్ర, శాంతి రమేష్, వాదా ప్రసాదరావు, పాలచర్ల శిరీష్, తీగిరెడ్డి ప్రశాంత్, టేకి వెంకటేష్, పాల్గొన్నారు.

క్రైస్ట్ ఇవాంజిలికల్ లూథరన్ మినిస్ట్రీ ద్వారా

## మొంథా సైక్లోన్ బాధితులకు రిలీఫ్ ఫండ్

**105 కుటుంబాలను గుర్తించి సరుకులు అందించిన పాస్టర్ ఐతి షాలేం రాజు**




**ప్రత్తిపాడు, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రత్తిపాడు, జగ్గంపేట నియోజకవర్గాలలో కొన్ని గ్రామాల నుండి ముంథా తుఫాన్ బాధితులను గుర్తించి వారికి నిత్యవసర సరుకులు బియ్యం, నూని, పప్పులు క్రైస్ట్ ఇవాంజిలికల్ లూథరన్ మినిస్ట్రీ డైరెక్టర్స్ కే.విజయ్ కుమార్, అశోక్ కుమార్‌లు పంపిణీ చేయగా వాటిని కాకినాడ జిల్లా కోఆర్డినేటర్ పాస్టర్ ఐతి షాలెం బాధిత కుటుంబాలకు అందించడం జరిగింది. క్రైస్ట్ ఇవాంజిలికల్ లూథరన్ మినిస్ట్రీ ద్వారా ఎంతో మందిని ఆధ్యాత్మికంగా బలపరిచి ఎన్నో కుటుంబాలను చెడు అలవాట్ల నుండి తప్పించి సమాజంలో గౌరవంగా బ్రతకడానికి ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. క్రైస్ట్ ఇవాంజిలికల్ లూథరన్ మినిస్ట్రీ వారు ఎన్నో సేవా కార్యక్రమాల ద్వారా వెనకబడిన వారికి విద్యను అందిస్తూ మరి ఎంతో మందికి ఆవాసాలను ఏర్పాటుచేసి ఆసరాగా నిలుస్తున్నారు. ఇందులో భాగంగానే ముంథా తుఫాన్ వల్ల బాధితులైన 105 కుటుంబాల వారికి నిత్యవసర సరుకులు అందించడం జరిగింది. క్రైస్ట్ ఇవాంజిలికల్ లూథరన్ మినిస్ట్రీ వారు చేస్తున్న స్వచ్ఛంద సేవను పలువురు దైవజనులు, పెద్దలు, గ్రామస్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ ఐతి షాలేం రాజుతో పాటు బేతేలు పెంతుకోస్తు చర్చ్ పాస్టర్ రాజాల షాలెం రాజు, పాస్టర్ అగస్టిన్, తదితర సంఘాల దైవజనులు పాల్గొన్నారు.

చిట్టచివరి ఎకరం వరకు దళ్వా సాగుకు

## నీటి ఇబ్బంది లేకుండా చర్యలు..

**కరప డీసీ చైర్మన్ సత్యనారాయణ, జనసేన మండల అధ్యక్షులు బండారు మురళి**



**కరప, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ రూరల్, కరప మండలం కరప, అరట్లకట్ట, గొడ్డటిపాలెం, జడ్డ బావవరం గ్రామాలకు శహపురం అక్కిరేవు నుంచి పారే కాలువల పనులు శుక్రవారం ప్రారంభిస్తామని కరప డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ పుణ్యమంతుల గంగాసత్యనారాయణ (పీజీ) తెలిపారు.కరప చంద్రన్న సమావేశ మందిరంలో ఇరిగేషన్, డ్రైనేజీ అధికారులు, నీటి సంఘాల ప్రతినిధులతో డిసెంబర్ 11న ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. దాళ్వా సాగుకు ఎక్కడా నీటి ఇబ్బంది లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఆదేశాల మేరకు ఒక్క ఎకరాకు కూడా నీటి సమస్య లేకుండా రైతులకు అందేలా కాలువల తవ్వకాలు, గుర్రపుడెక్కల తొలగింపు పనులు చేస్తున్నారు.నీటి సంఘాలు, అధికారులు సమిష్టిగా పనిచేసి సాగుకు ఎద్దడి లేకుండా చూడాలని ఎమ్మెల్యే నానాజీ జనసేన నాయకులకు ఆదేశించారు. మండల పరిధిలో పంట కాలువలు, డ్రైన్లు గత ఐదేళ్ళుగా సరిగా లేకపోవడం ముఖ్యంగా మూడేళ్లుగా శహపురం అక్కిరేవు నుంచి పై గ్రామాలకు నీరు ఆటంకం కలిగిస్తోందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు బండారు మురళి, కరప మండలం వైస్ టి సి మెర్ల వీర వెంకట ప్రభాకర్ చౌదరి (చిన్న బాబు) జడ్ బావవరం సొసైటీ చైర్ పర్సన్ గంట వీరన్న చౌదరి, అరట్ట కట్ల జనసేన గ్రామ అధ్యక్షులు బత్తుల సతీష్, గొడ్డటిపాలెం గ్రామ అధ్యక్షులు వీరమరెడ్డి ముత్యాలరావు, పంతుల సతీష్, నిమ్మకాయల సత్తిబాబు మొదలగు రైతులు అధికారులు పాల్గొన్నారు.

## ఎద విధానంలో విత్తనాలు ఈ నెలాఖరు లోగా జల్లుకోవాలి : జెడిఎ



**కరప, విశ్వం వాయిస్ న్యూస్ :** కరప మండలంలోని వివిధ గ్రామాల్లో జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ డా.ఎన్ విజయ్ కుమార్ కరప నీటి సంఘం నాయకులు పీజీ సత్యనారాయణ తో పర్యటించారు. గురువారం అరట్లకట్ట గ్రామంలో జేడీఎ ఎన్ విజయకుమార్ పర్యటించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పర్యటన చేపట్టినట్లు తెలుపుతూ కాలువ పూడికతీత పనులు ఈనెల 19 నుండి మొదలుపెట్టి, నాలుగైదు రోజుల్లో పనులు పూర్తవుతాయని. రైతులంతా ఈ నెలాఖరు లోపుగా ఎద విధానంలో విత్తనాలు చల్లుకోవాలని, తద్వారా మాత్రమే ఏప్రిల్ నెలాఖరు నాటికి కోతకు వస్తుందని రైతులను కోరుతూ ఈ విధానాన్ని పాటించే విధంగా రైతులను చైతన్య పరచాలని అధికారులను ఆదేశిస్తూ, ఈ ప్రచారంలో సహకరించాలని కూటమి నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఐ.సత్య, డిసి.పి జి.సత్యనారాయణ, జనసేన మండల అధ్యక్షుడు బండారు మురళి,జెడ్ భావారం సొసైటీ అధ్యక్షులు గంట వీరన్న చౌదరి కూటమి నాయకులు రైతులు పాల్గొన్నారు.

# ఎడిటర్ వాయిస్

## ఆర్థిక ఇబ్బందులా.. జగన్ అంటే నిర్లక్ష్యమా..?

పార్టీ అధినేత జగన్ బలవంతంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అందుకే వారు కూడా అయిష్టంగానే ఈ కార్యక్రమాన్ని మమ అనిపించే దిశగా నడిపించారని విశ్లేషకులు భావిస్తున్నారు. వైసీపీ నేతల పరిస్థితి ఇబ్బందుల్లో పడిందా? ఆర్థికంగా నాయకులు ఇబ్బందుల్లో ఉన్నారా? అంటే ఒకింత ఆశ్చర్యకర పరిణామాలు కనిపిస్తున్నాయి. తాజాగా రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాలేజీల పిపిపి విధానానికి వ్యతిరేకంగా వైసిపి నాయకులు ఉద్యమాలు నిర్వహించారు. నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు కూడా చేపట్టారు. ఇలాంటి కార్యక్రమాల్లో సహజంగా ఏ కార్యక్రమాన్ని ఉద్దేశించి నిర్వహిస్తున్నారు.. అనే దాన్ని ప్రతిబింబించేలాగా ఫ్లెక్సీలు బ్యానర్లు ఏర్పాటు చేయాలి. అదేవిధంగా ఆయా కార్యక్రమాలకు సంబంధించిన అంశాలను కూడా పేర్కొనాలి. కానీ, చిత్రమేమిటంటే రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఈ వైసీపీ ర్యాలీలో అన్ని బ్యానర్లు కూడా గత ఎన్నికలకు ముందు రూపొందించిన వాటిని ప్రదర్శించడం. నిజానికి ఫ్లెక్సీలకు మహా అయితే ఓ పదివేల రూపాయలు ఖర్చవుతుంది. మరి ఆ మాత్రం కూడా నాయకుల దగ్గర సొమ్ము లేదా లేకపోతే ఉద్దేశపూర్వకంగానే ఎందుకు ఖర్చు చేయాలని అనుకున్నారా తెలియదు. కానీ గత ఎన్నికల సమయంలో %-%వైసీపీకే మీ ఓటు%- -%జగన్కే మీ ఓటు%-% అని రాసిన ఫ్లెక్సీలను బ్యానర్లను పట్టుకుని నాయకులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. వచ్చిన వారికి కూడా ఇలాంటి బ్యానర్ లనే ఇచ్చారు. మరి దీన్ని ఎలా చూడాలి? నాయకుల దగ్గర సొమ్ము లేదని భావించాలా లేకపోతే పార్టీ ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉందని అనుకోవాలా? అనేది ప్రశ్న. నిజానికి ఎన్నికలు ముగిసి ఏడాదిన్నర అయింది. ఇంతలోనే నాయకుల దగ్గర సొమ్ము లేదని అంటే ఎవరు నమ్మే పరిస్థితి లేదు. కానీ, ఇప్పుడు అలా ఎందుకు చేయాల్సి వచ్చింది? అనేది ఆలోచిస్తే ఈ కార్యక్రమాన్ని నాయకులు ఇష్టంగా అయితే నిర్వహించలేదని స్పష్టమవుతోంది. పార్టీ అధినేత జగన్ బలవంతంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అందుకే వారు కూడా అయిష్టంగానే ఈ కార్యక్రమాన్ని మమ అనిపించే దిశగా నడిపించారని విశ్లేషకులు భావిస్తున్నారు. లేకపోతే, కనీసం ఒక పదివేల రూపాయలు ఖర్చుపెట్టి ఆమాత్రం కొత్తగా బ్యానర్లు రూపొందించలేరా ఫ్లెక్సీలు కట్టలేరా అనేది ప్రశ్న. వాస్తవానికి కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని గత నెలలోనే పూర్తిచేయాలని భావించారు. అయితే ఎక్కడికక్కడ నాయకులు ఉదాసీనంగా వ్యవహరించడం, పార్టీ అధిష్టాన పై ఉన్న ఆవేదన కావచ్చు ఆవేశం కావచ్చు ఏదైనా ఏ కారణంతో అయినా నాయకులు ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. దీంతో ఇటీవల ఈ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించిన జగన్.. సీరియస్‌గా తీసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దీని విజయవంతం చేయాలని ఆయన తేల్చి చెప్పారు. కొన్ని కొన్ని చోట్ల అయితే అసలు నాయకులకు తీవ్రంగానే హెచ్చరికలు జారీ చేశారు.



ఈ పరిణామాల నేపథ్యంలోనే నాయకులు చేస్తే చేశాం అన్నట్టుగా వ్యవహరించి పాత బ్యానర్లు పాత ఫ్లెక్సీలతోనే ఈ కార్యక్రమాన్ని నడిపించడం కనిపించింది. దీంతో పార్టీ పెట్టుకున్న లక్ష్యం ఏ మేరకు నెరవేరుతుంది అన్నది చూడాలి.

ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు

## టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి : యూటీఎఫ్




**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** యూటీఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు టెట్ నుండి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని కోరుతూ యూటీఎఫ్ కాకినాడ జిల్లా శాఖ అధ్యక్షులు సిహెచ్ సూరిబాబు అధ్యక్షతన ధర్నా జరిగింది..యూటీఎఫ్ పూర్వపు రాష్ట్ర కార్యదర్శి జి ప్రభాకర వర్మ ధర్నా శిబిరాన్ని ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ 2025 సెప్టెంబర్ 1న సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు ను అనుసరించి 2010 కి ముందు నియామకమైన ఉపాధ్యాయులు అందరూ టెట్ పరీక్ష ఉత్తీర్ణులు కావాలనడం ఉపాధ్యాయులందరికీ ఆందోళన కలిగిస్తున్నదని, విద్యాశాఖామంత్రి సుప్రీంకోర్టు తీర్పు పై రివ్యూ పిటిషన్ దాఖలు చేస్తామని చెప్పినా ఆచరణలో అమలు జరగలేదని, అదేగాక ఇటీవల విద్యాశాఖామంత్రి కేంద్ర విద్యాశాఖామంత్రిని కలిసిన సందర్భంలోనైనా ఈ అంశాలను ప్రస్తావించకపోవడం చాలా బాధాకరమని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కలుగజేసుకుని సుప్రీంకోర్టు లో రివ్యూ పిటిషన్ వేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ ఈకార్యక్రమం వివిధ సంఘనాయకులు మాట్లాడుతూ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి రవి చక్రవర్తి మాట్లాడుతూ ఎస్ ఎస్సి 100 రోజుల ప్రణాళికలో రెండవ శనివారం, ఆదివారం, పండుగ సెలవులు మినహాయించాలని డిమాండు చేశారు. ఈ ప్రణాళికలో సెలవు లేకపోవడంతో విద్యార్థులు చాలా ఆందోళనకు గురి అవుతున్నారని వాళ్ల మానసిక పరిస్థితిని బట్టి 100 రోజుల ప్లాన్ ను మార్పు చేసి సెలవులను మినహాయించాలని డిమాండు చేశారు. యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కెవివి నగేష్ మాట్లాడుతూ బదిలీలు జరిగి 6 నెలలు గడిచినా గానీ ఇప్పటికీ ఉపాధ్యాయులను రిలీవ్ చేయలేదని వెంటనే ప్రభుత్వం అకడమిక్ ఇన్స్ట్రక్టర్స్ నియమించి ఆయా ఉపాధ్యాయులను రిలీవ్ చేసి బదిలీలలో వారు కోరుకున్న పాఠశాలల్లో జాయిన్ అయ్యేందుకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. జిల్లా గౌరవ అధ్యక్షులు ఎంవి సాయిరాం మాట్లాడుతూ సింగిల్ టీచర్లకు కనీసం ఒకరోజు సెలవు పెట్టుకోవటానికి కూడా చాలా ఇబ్బందులు ఉన్నాయని జిల్లా విద్యాశాఖాధికారి కలుగజేసుకుని సింగిల్ టీచర్లకు సెలవు పెట్టుకోవటానికి, ఓహెచ్ వినియోగించుకోవడానికి తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడానికి ఎంఈవో లకు ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా సహాధ్యక్షులు ఎన్ గోవిందరాజులు మాట్లాడుతూ ప్రతిరోజు 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష నిర్వహించాలనే నిబంధన తొలగించాలని డిమాండ్ చేశారు. సిఐటియూ నాయకులు పి.వీరబాబు ధర్నాకి సంఘీభావం తెలిపి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్ లను తెచ్చి కార్మికులకు 8 గంటల పనివిధానం రద్దు చేసి 12 గంటలు పని చేయించడానికి పూనుకున్నదని ఈ చర్యను అందరూ ఖండించాలని 10 గంటల పని విధానం మన రాష్ట్రంలో కూడా అమలు చేయడానికి అసెంబ్లీలో చట్టం చేసిందని ఇది చాలా దుర్మార్గమని తెలిపారు .ధర్నా అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ కి డిమాండ్లతో కూడిన మెమోరెండం ఇవ్వడం జరిగింది. అలాగే కలెక్టరేట్ నుండి డిఇఓ కార్యాలయం వరకూ ర్యాలీ గా వెళ్లి డిఇఓ కి ప్రాతినిధ్యం చేసి సమస్యలు పరిష్కరించాలని కోరడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు బి.నాగమణి, కోశాధికారి పివిఎన్ గణేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు టి.సీతారామయ్య, ఆర్.జయప్రకాష్, కె.పెద్దిరాజు, జి.నాగరాజు, పివివి సత్యనారాయణ, డి.కనక దుర్గా దేవి, ఏ సీతారామరాజు. టి.రామలక్ష్మి, జె.సోమరాజు, ఎస్ ఎస్ ఆర్ కె ప్రసాద్, సీ హెచ్ ఆశీర్వాదం, షేక్ తాజుద్దీన్ బాబా, ఆడిట్ కమిటీ కన్వీనర్ పి రాజబాబు, రాష్ట్ర కౌన్సిలర్లు వి.సోనీ, ఎస్ శ్రీరాములు, కుటుంబ సంక్షేమ సంఘం డైరెక్టర్లు సీహెచ్ త్రిమూర్తులు, విజమహేశ్వరరావు, ఎన్ వీరబాబు, జి.రాజు, అన్ని మండల పట్టణ శాఖల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కార్యకర్తలు సుమారు 300 మంది పాల్గొన్నారు.

వాట్సాప్ గవర్నెస్ 'మన మిత్ర'లో

## ఎఫ్ఐఆర్ డౌన్‌లోడ్ సౌకర్యం

**పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే 'ఎఫ్ఐఆర్' ప్రతిని పొందండి : జిల్లా ఎస్పీ**



**కాకినాడ క్రైమ్, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజలకు మరింత సులభమైన, వేగవంతమైన మరియు పారదర్శకమైన పోలీస్ సేవలు అందించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాట్సాప్ గవర్నెన్స్ – "మన మిత్ర" సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు...ప్రతి "ఎఫ్ ఐ ఆర్ "నమోదు అనంతరం ఫిర్యాదుదారులు తమ"ఎఫ్ ఐ ఆర్" ప్రతిని పోలీస్ స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సులభంగా డౌన్‌లోడ్ చేసుకునే సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు.

**ఎఫ్ఐఆర్ డౌన్‌లోడ్ విధానం..**

ఫిర్యాదుదారు 95523 00009 నంబర్‌ను తన మొబైల్‌లో సేవ్ చేసి వాట్సాప్‌లో "హాయ్ " పంపాలి. మెనూ నుండి Police Services Download FIR ఎంపిక చేసుకోవాలి.అవసరమైన వివరాలను నమోదు చేసి "ఎఫ్ ఆర్ ఐ "ప్రతిని వెంటనే డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.ఈ సేవల ద్వారా ప్రజలకు సమయం ఆదా కావడంతో పాటు, పోలీస్ సేవల్లో మరింత పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. జిల్లా లోని పోలీస్ అధికారులు అందరూ ఈ సేవపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఈ అవకాశాన్ని ప్రజలు కూడా సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ జి బిందుమాధవ్ కోరారు.

జాతీయ బాస్కెట్ బాల్ పోటీలకు

## ఎంపికైన హేమచరణ్

**భగవాన్ శ్రీ సత్యసాయి బాబా స్కూల్ విద్యార్థి ఎంపికపై హర్షం**
**శిక్షణ ఇచ్చిన బురిడి విజయ్ భాస్కరరావు ఆనందం**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా తరపున ఎస్ జి ఎఫ్ 69వ స్కూల్ గ్రిక్స్‌కి బాస్కెట్బాల్ టీంలో అండర్ -14 కేటగిరి విభాగంలో గోరక్షణ పేట "భగవాన్ శ్రీసత్య సాయి బాబా ఇంగ్లీష్ మీడియం స్కూల్" విద్యార్థి బత్తుల హేమచరణ్ ఎంపికయ్యాడు. ఈ క్రీడాకారుడు స్థానిక డిఎమ్ హెచ్ గ్రౌండ్ లో బాస్కెట్ బాల్ శిక్షణ కోచ్ బురిడి విజయ్ భాస్కర రావు(చిన్ని) వద్ద ప్రతిరోజు శిక్షణ పొందాడు. దీంతో ఆయన ఆనందం వ్యక్తంచేశారు ఎస్ జి ఎఫ్ జిల్లా తరపున ఇది రెండవసారి.అలాగే అసోసియేషన్ జిల్లా ఫెడరేషన్ తరపున ఒకసారి స్టేట్ నేషనల్ క్యాంప్ శిక్షణ కూడా పొందాడు.మొన్న జరిగిన స్టేట్ టోర్నమెంట్ కు ఎస్ జి ఎఫ్.తరపున చిత్తూరు జిల్లా మదనపల్లి లో తూర్పుగోదావరి జట్టు రెండవ స్థానంలో నిల్చింది. ఆ జట్టు అంతస్థాయికి రావడానికి కీలకమైన ప్లేయర్‌గా ప్రతిభను గుర్తించి జాతీయస్థాయికి ఎంపికయ్యాడు.ఈనెల 21న జరగబోయే మధ్యప్రదేశ్ జబల్పూర్‌లో స్కూల్ నేషనల్‌కి వెళ్తాడు.ఈసందర్భంగా పలువురు హర్షం వ్యక్తంచేస్తూ జాతీయ స్థాయిలో గెలుపు సాధించాలని ఆకాంక్షించారు.

## 21న జిల్లా కబడ్డీజట్టు ఎంపిక

**జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి బురిడి త్రిమూర్తులు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈనెల 21వ తేదీన తూర్పుగోదావరిజిల్లా కబాడీ అసోసియేషన్ ఆధ్వర్యం లో పురుషుల కబడ్డీ జట్టు ఎంపిక జరుగుతుందని జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి బురిడి త్రిమూర్తులు తెలిపారు.ఆరోజు మధ్యాహ్నం రెండు గంటల నుండి స్థానిక ఎస్ కే వి టి డిగ్రీ కాలేజీలో ఈ ఎంపిక జరుగుతుందని, తూర్పు గోదావరిజిల్లాలోని 19 మండలాల్లో ఉన్న కబడ్డీ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు సీనియర్ కబడ్డీ క్రీడాకారులు పాల్గొనాలని ఆయన కోరారు. కబడి క్రీడాకారులు 85 కేజీలలోపుఉండాలని, తమఆధార్ కార్డు తప్పనిసరిగాతీసుకొని రావాలని ఆయన తెలిపారు. జిల్లా నుంచి ఎంపికైన క్రీడాకారులుఈనెల 26 నుంచి 28వ తేదీవరకు కర్నూలు జిల్లా పంచలింగం గ్రామంలో జరిగే అంతర్ జిల్లాల కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని బురిడి త్రిమూర్తులు తెలియ చేశారు.ఇతర వివరాలకు 98487 35152 నెంబరులో తనను సంప్రదించవచ్చని ఆయన కోరారు.

ఆదిత్య కళాశాలలో

## రక్తదాన శిబిరం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక ఆదిత్య కాలేజ్ ఆఫ్ కామర్స్,ఆదిత్య డిగ్రీ కళాశాల,ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు నేడు బిజినెస్ స్కూల్లో 80 యూనిట్స్ రక్తదానం చేశారు.. కాకినాడ నుండి విచ్చేసిన డాక్టర్ పరాశర ఆధ్వర్యంలో వారి సిబ్బంది రాధ, అన్నపూర?, దేవి, ఆలీషాల సహకారంతో ఎంబీఏ విద్యార్థులు ఎంసీఏ విద్యార్థులు,యానిమేషన్ విద్యార్థులు, బీకాంలో 22 మంది విద్యార్థులు ఆదిత్య కాలేజ్ ఆఫ్ కామర్స్ లో ప్రిన్సిపాల్ కె.వి.శ్రీరామ్ సమక్షంలో 80 యూనిట్లు రక్తదానం చేయడం జరిగింది. రాజమండ్రి ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి నేత ృత్వంలో డాక్టర్ జి.వి.ఎస్.నాగేశ్వరరావు ప్రేరణతో జరిగిన ఈ కార్యక్రమానికి ఇండియన్ యూత్ రెడ్ క్రాస్ కోశాధికారిణి డాక్టర్ జి.ఎన్ .వి. ఎ.బి.ఎస్. మహాలక్ష్మి అతిథిగా విచ్చేశారు. ఈ సందరరేగా రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి హెచ్.వి రమాదేవి మాట్లాడుతూ తాను 14 సార్లు రక్తదానం చేశానని, రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి.వి.ఎస్ నాగేశ్వరరావు నేడు 70వ సారి రక్తదానం చేశారని తెలియజేశారు. తదుపరి ముఖ్యఅతిథిగా రక్తదాన కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖ మానసిక వైద్యులు నిత్య విద్యార్థి,బి.సి రాయ్ అవార్డు గ్రహీత డాక్టర్ కర్రి రామారెడ్డి అధ్యక్షతన రిపబ్లిక్ దే పెరేడ్ కు ఎంపికైన ఎం. హరిప్రియ అభినందన సభ జరిగింది. ఆర్. డి. పెరేడ్ కు ఎంపికైన హరిప్రియ గురించి డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి మాట్లాడుతూ,రిపబ్లిక్ దే పెరేడ్ కు ఎంపికైన ఎం.హరిప్రియ గొప్ప భరతనాట్య కళాకారిణి అని, కుంభమేళాలో సైతం న ృత్యం చేసిందని, ఎన్నో జాతీయ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ప్రేక్షకుల మన్ననలు పొందడమే కాకుండా ఎన్నో అవార్డులు, రివార్డులు సంపాదించిందని తెలిపారు.

# హెల్త్ వాయిస్

## ఒంట్లో పేరుకుపోయిన కొవ్వును కరిగించే ఒకే ఒక డ్రింక్

### ఎక్స్‌పర్ట్ చెప్పిన టైమ్‌కి తాగితే బరువు ఇట్టే తగ్గుతారు



బరువు తగ్గడం అనుకున్నంత ఈజీ కాదు. బరువు తగ్గడానికి ఎంతో శ్రమించాల్సి ఉంటుంది. ముఖ్యంగా బరువు తగ్గడానికి ఓపిక ఉండాలి. వెంటనే బరువు తగ్గాలనుకోకూడదు. పక్కా డైట్ ప్లాన్, వ్యాయామం పాటించాలి. అంతేకాకుండా కొన్ని ఆహారాలు, డ్రింక్స్ డైట్‌లో భాగం చేసుకోవాలి. అలాంటి ఓ డ్రింక్ గురించి ప్రముఖ డైటీషియన్ తమన్నా దయాల్ షేర్ చేసుకున్నారు. ఈ రోజుల్లో చాలా మంది అనేక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ప్రజల ఆహారపు అలవాట్లు, జీవనశైలి, వ్యాయామానికి దూరంగా ఉండటమే ఇందుకు కారణం. ముఖ్యంగా ఆహారపు అలవాట్లు అనేక ఆరోగ్య సమస్యలకు కారణమవుతున్నాయి. జంక్ ఫుడ్ తినడం, షుగరీ డ్రింక్స్ తాగడం వల్ల అధిక బరువు, బెల్లీ ఫ్యాట్ వంటి సమస్యలతో బాధపడుతున్నారు. బరువు పెరిగితే డయాబెటిస్, ఫ్యాటీ లివర్, అధిక రక్తపోటు వంటి సమస్యలు కూడా పెరుగుతాయి. ఇక, బరువు తగ్గడానికి చాలా మందికి అనేక పద్ధతులు ఫాలో అవుతున్నారు. కొందరి తినే తిండిలో మార్పులు చేసుకుంటే.. మరికొందరు జిమ్‌ల చుట్టూ తిరుగుతున్నారు. చాలా మందికి బరువు తగ్గడానికి ఏం తినాలో, తాగాలో తెలియదు. బరువు తగ్గడానికి మ్యాజిక్ డ్రింక్ ఒకటి ఉంది. ఈ డ్రింక్ రోజూ తాగితే బరువు తగ్గడమే కాకుండా.. శరీరంలో పేరుకుపోయిన కొవ్వు కరిగిపోతుంది. ఇంతకీ ఆ డ్రింక్ ఏంటి అనుకుంటున్నారా, అదే బ్లాక్ కాఫీ. ఈ డ్రింక్ తాగడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. అయితే, ఎప్పుడు, ఎంత మోతాదులో తాగాలో చాలా మందికి క్లారిటీ లేదు. ఇలాంటి వారికి క్లారిటీ ఇచ్చారు డైటీషియన్ తమన్నా దయాల్. ఆమె ప్రకారం బరువుతో పాటు కొవ్వు తగ్గడానికి బ్లాక్ కాఫీ ఎంత మోతాదులో తాగాలి, ఎలా తాగాలో ఇప్పుడు తెలుసుకుందాం.

**బ్లాక్ కాఫీ బరువు తగ్గడానికి ఎలా సాయపడుతుంది?**

బ్లాక్ కాఫీలో క్లోరోజెనిక్ ఆమ్లం ఉంటుంది. ఈ పదార్థం గ్లూకోజ్ ఉత్పత్తిని తగ్గిస్తుంది. ఇది మీ శరీరంలో కొవ్వును వేగంగా బర్న్ చేయడంలో సాయపడుతుంది. అదనంగా బ్లాక్ కాఫీ కాలేయంపై పనిచేస్తుంది. కాలేయాన్ని సక్రియం చేస్తుంది. అంటే కాలేయ పనితీరును మెరుగుపరుస్తుంది. కాలేయ పనితీరు మెరుగవ్వడం వల్ల జీవక్రియ వేగవంతం అవుతుంది. ఇది శరీరాన్ని డీటాక్సిఫై చేస్తుంది. అంటే విషపదార్థాల్ని బయటకు పంపుతుంది. దీంతో, బరువు తగ్గడం ఈజీ అవుతుందని తమన్నా అంటున్నారు. బ్లాక్ కాఫీ తాగడం అందరికీ సరైనది కాదు. తాగే ముందు మీ శరీర రకాన్ని అర్థం చేసుకోవడం ముఖ్యమని డైటీషియన్ తమన్నా అంటున్నారు.అసిడిటీ సమస్యతో బాధపడేవారు బ్లాక్ కాఫీని ఎట్టి పరిస్థితుల్లో తాగకూడదు. ఇక, బ్లాక్ కాఫీని ఉదయం ఖాళీ కడుపుతో తాగాలని డైటీషియన్ తమన్నా అంటున్నారు. ఇది మీ శక్తి స్థాయిల్ని పెంచుతుంది. వ్యాయామానికి కావాల్సినంత శక్తి లభిస్తుంది. ఇది శరీరంలో పేరుకుపోయిన కొవ్వును వేగంగా బర్న్ చేస్తుంది.

విశ్వం వాయిస్
VISWAMVOICE TELUGU DAILY
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్
శుక్రవారం, 19 డిసెంబర్ 2025
www.viswamvoice.com





ఫెన్స్ నర్స్ డేలో

# నకరా జన్మదిన వేడుకలు



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** రావులపాలెం మండలం ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ డి ఎన్ నకరా వారిపుట్టినరోజు సందర్భంగా పెన్షనర్స్ డే CRC రోడ్ నందు సరిపెల్ల వారి వీధిలో రాజులతోటలో జరిగింది. సీనియర్స్ 11మందికి సన్మానం జరిగింది. సన్మానం కార్యక్రమం తరువాత అందరికీభోజనాలు ఏర్పాటు చేశారు. పెన్షనర్స్ డే రోజున సన్మాన గ్రహీతలు పి.సత్యవేదం, పడాల సుబ్బారెడ్డి, ఎంవిఆర్ సుబ్రహ్మణ్య శర్మ, పండా ప్రసాద్ కోపెల్ల సత్యనారాయణ, పులవర్తి గోపాల కృష్ణ మూర్తి, ఐ.వెంకట రత్నం, కొంపెల్ల రామ సోమయాజులు, గుత్తుల సత్యనారాయణ, మోకా సూర్యనారాయణ, బి.పెదకాపు అధ్యక్షులు ఎవిఎల్ నారాయణ, సెక్రటరీ పి గోపాలకృష్ణ మూర్తి, ట్రెజరర్ కృష్ణ మోహన్, యజ్ఞ నారాయణ, సూర్య ప్రకాష్, పనసయ్య, దొమ్మేటి సత్యనారాయణ, ఎస్ వి వి సత్యనారాయణ రెడ్డి, తదితరులు 70మంది సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి

# రూ.4.80 కోట్ల నిధుల మంజూరు : ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** మందపల్లి ఆలయంలో తైలాభిషేక మండపం నిర్మాణానికి రూ.3 కోట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కృషితో నియోజకవర్గం లోని పలు ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు అయ్యాయి. మందపల్లి శ్రీ పార్వతీ సమేత మందేశ్వర స్వామి వారి ఆలయంలో తైలాభిషేకం మండపం నిర్మాణానికి రూ.3కోట్ల నిధులు మంజూరయ్యాయి. పలివెల శ్రీ ఉమాకొప్పేశ్వర స్వామి వారి ఆలయంలో రాజగోపురం పునర్నిర్మాణానికి రూ.50లక్షలు మంజూరయ్యాయి. రావులపాలెం మండలం పొడగట్లపల్లిలోని శ్రీ ఉప్పలపాటి జానకిరామయ్య అన్నదాన చౌల్ట్రీ అన్నదాన మండపం పునర్నిర్మాణానికి రూ.1కోటి నిధులు మంజూరయ్యాయి. ఆత్రేయపురం మండలం ర్యాలి శ్రీ వాగ్దేవి మహాలక్ష్మమ్మ, ముత్యాలమ్మ ఆలయంలో శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి రూ.30లక్షల నిధులు మంజూరయ్యాయి. నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డిలకు ఎమ్మెల్యే బండారు కృతజ్ఞతలు తెలియజేశారు.

రావులపాలెంలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలపై

# అవగాహన కార్యక్రమం



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు-2025 సందర్భంగా రావులపాలెం మండలంలోని వాగ్దేవి పాఠశాలలో విద్యుత్ పొదుపుపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని విద్యుత్ శాఖ ఏ.ఈ. పి.నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమానికి అమలాపురం ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే రాంబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖన, వ్యాసరచన పోటీలు నిర్వహించగా, ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ విద్యుత్‌ను సమర్థవంతంగా వినియోగించడం, అనవసర వృథాను నివారించడం వంటి అంశాలపై విద్యార్థులకు వివరించారు. భవిష్యత్తు తరాలు ఇంధన పొదుపుపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వల్లీ బాషా కొత్తపేట డిప్యూటీ ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి. చిట్టి రాజు, మరియు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రంలోనే తొలిసారిగా

# ఎంఎస్ఎమ్ఈ గైడెన్స్ సెల్ ఏర్పాటు

కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు





**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల ఏర్పాటు కీలకం కావాలి రాష్ట్రంలోనే తొలిసారిగా ఎంఎస్ఎమ్ఈ గైడెన్స్ సెల్ ఏర్పాటు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఇంటింటికి ఒక పారిశ్రామికవేత్త తయారవ్వాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. మండలానికి 50 నుంచి 100 మంది పారిశ్రామిక వేత్తలు తయారైతే, వారు మరింత మందికి ఉపాధి కల్పిస్తారని, దాంతో ప్రాంత అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఎంఎస్ఎమ్ ఈ (సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు) స్థాపనపై డ్వాక్రా సంఘాల యాని మేటర్లు తదితరులకు కొత్తపేటలో నిర్వహించిన అవగాహన సదస్సులో డీఆర్డీఏ పీడీ ఇన్‌చార్జ్ తదితరులతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. పరిశ్రమల ఏర్పాటుపై అవగాహన కల్పించేందుకు రాష్ట్రంలోనే తొలిసారిగా రావులపాలెంలో ఎంఎస్ఎమ్ఈ గైడెన్స్ కార్యాలయం ప్రారంభించామని తెలిపారు. పరిశ్రమల స్థాపనలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడంలో ఈ కార్యాలయం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యాలయంలో నలుగురు యువ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని వివరించారు. డ్వాక్రా మహిళలు ఇప్పటికే స్వయం ఉపాధిలో నైపుణ్యం సాధించారని, మహిళలను మరింత ప్రోత్సహించాలనే ఉద్దేశంతో నూతన డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం రూ.15 వేల ప్రోత్సాహకాన్ని అందించనున్నట్లు తెలిపారు. మహిళలకు ఎంఎస్ఎమ్ఈ పరిశ్రమల ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశేష ప్రోత్సాహం అందిస్తున్నాయని, మహిళలకు 35 శాతం సబ్సిడీ, ఎస్సీ వర్గాలకు చెందిన మహిళలకు 45 శాతం సబ్సిడీ అందుతుందని చెప్పారు. పరిశ్రమలు ఏర్పాటు చేయాలనుకునేవారు వినూత్నంగా ఆలోచించాలని, టెక్నాలజీ బేస్డ్, మార్కెటింగ్ బేస్డ్, సర్వీస్ సెక్టార్‌లను బేరీజు వేసుకుని పరిశ్రమ లను గ్రౌండ్ చేయాలని సూచించారు. క్వాయర్ పరిశ్రమ స్థాపనపై ఆసక్తి ఉన్నవారు నేదునూరులో అత్యాధునిక యంత్రాలతో ఏర్పాటు చేసిన పరిశ్రమలను సందర్శించాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు బంగారు బాతుల్లాంటివని, కేవలం సబ్సిడీ కోసమే పరిశ్రమను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. సిబిల్ స్కోర్‌ను మెయింటైన్ చేస్తే గ్యారంటీ లేకుండానే బ్యాంకులు రుణాలు ఇచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. వచ్చే జనవరి 11, 12, 13 తేదీల్లో ఆత్రేయపురంలో డ్రాగన్ పడవ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. లొల్ల లాకుల వద్ద ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తామని, స్టాల్స్ ఏర్పాటు చేసుకునేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుత్తుల సాయికి అభినందనలు తెలిపిన

# గుబ్బల మూర్తి

జిల్లా అధ్యక్షునికి అభినందనల వెల్లువ



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లా టిడిపి అధ్యక్షునిగా గుత్తుల సాయిని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నియమించడంతో అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా నలుమూలల నుండి టిడిపి కార్యకర్తలు అభిమానులు ముమ్మిడివరం నియోజకవర్గం గాడి లంక గ్రామం గుత్తుల సాయి స్వగ్రామానికి వెళ్లి నేరుగా అభినందనలు తెలుపుతున్నారు. కొత్తపేట నుండి టిడిపి సీనియర్ నాయకులు గుబ్బల మూర్తి తదితరులు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ శెట్టిబలిజ సామాజిక వర్గానికి చెందిన గుత్తుల సాయికి పదవి కేటాయించడం పట్ల బీసీ సామాజిక వర్గాలలో ఆనందం చోటుచేసుకుందని ఈ సందర్భంగా జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు గుబ్బల మూర్తి కృతజ్ఞతలు తెలియజేశారు. గుబ్బల మూర్తి తో పాటు గుబ్బల వెంకటరమణ, దాట్ల బాబు గుబ్బల సుబ్రహ్మణ్యం కుడుపూడి శ్రీనివాస్ గుబ్బల నాగరాజు తదితరులు అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

సాయితేజా విద్యానికేతన్‌లో

# అబ్బుర పరిచిన సైన్స్ ఎక్స్పో

మూడు రోజుల పాటు జరగనున్న సైన్స్ ఎక్స్పో కార్యక్రమాలు
ముఖ్య అతిథిగా పాల్గొన్న అనపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ నల్లమిల్లి మనోజ్
నేడు రాయవరం రానున్న జిల్లా సైన్స్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం





**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచడంతో పాటు, వారిలోని సృజనాత్మకతను వెలికితీసేందుకు సైన్స్ ఎక్స్పో కార్యక్రమాలు దోహదపడతాయని అనపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి పేర్కొన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండల కేంద్రమైన రాయవరంలో గల సాయితేజ విద్యానికేతన్ పాఠశాలలో కరస్పాండెంట్ కర్రీ పద్మావతి, అకడమిక్ డైరెక్టర్ కర్రి భాను రేఖ సందీప్ రెడ్డిల సమక్షంలో స్టడీ ఎక్స్పో ను గురువారం మండల పరిషత్ అధ్యక్షులు నౌడు వెంకటరమణ ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ కార్యక్రమానికి తొలిరోజు ముఖ్య అతిథిగా అనపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి పాల్గొని విద్యార్థుల ప్రదర్శించిన ఆవిష్కరణలను ఆసక్తిగా తిలకించారు. ఈ స్టడీ ఎక్స్పోలో సుమారు 800 మంది విద్యార్థులు తయారుచేసిన బయోడైవర్సిటీ ,పవర్ హబ్, మినీ మోడల్స్, అవర్ లవ్లీ హుడ్,లాంగ్వేజ్ క్లబ్ విభాగాలలో 394 ప్రాజెక్టులను ప్రదర్శించగా, పదవ తరగతి విద్యార్థులు తయారుచేసిన విమాన ప్రమాదాలు సంభవించినపుడు, వాటినుండి ఎలా తప్పించుకునే కోవలో చెప్పిన తెలియచెప్పిన విధానాలు, ఆకట్టమెరీన్ లైఫ్ కు సంబంధించి సముద్రంలో జీవించే జీవరాసుల జీవన విధానం, సెన్సార్‌ను ఉపయోగించి రద్దీగా ఉండే షాపింగ్ మాల్స్,సెల్లార్ల, పార్కింగ్ స్లాట్స్, ఎన్ని ఉన్నాయో తెలియపరిచే డివైస్ లకు సంభందించిన వివరణలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా యువ నాయకులు మనోజ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ప్రదర్శనలను తిలకిస్తున్న తరుణంలో తమ బాల్య దినాలు గుర్తొస్తున్నాయన్నారు. పాఠశాల లోకి ప్రవేశించగానే సర్వమత సహనం పాటిస్తూ ఏర్పాటు చేసిన హిందూ,ముస్లిం, క్రైస్తవ పండుగ విశేషాలు, విద్యార్థుల వివరణ ఆకర్షణీయంగా ఉందని, ఇలాంటి కార్యక్రమాలు సైన్స్ పట్ల విద్యార్థులలో ఆసక్తిని పెంచడంతో పాటు, వారిలోని సృజనాత్మకతను వెలికితీసేందుకు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో రామ చంద్రపురం, కొత్తపేట డివిజన్ డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పి.రామలక్ష్మణ మూర్తి, మండల విద్యాశాఖాధికారి వై.సూర్యనారాయణ, రాయవరం గ్రామ సర్పంచ్ చంద్రమళ్ల రామకృష్ణ, రాయవరం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఉండవల్లి రాంబాబు, చాణక్య హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ గోపి రవితేజ, ప్రత్యూష రెడ్డి దంపతులు, వాలంటరీ బ్లడ్ అండ్ ఐ డోనర్స్ అధ్యక్షులు వెలగల ఫణికృష్ణారెడ్డి, రాయవరం జడ్పీ హైస్కూల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ కోటేశ్వరరావు(చిన్ని), పడాల కమలా రెడ్డి, పాఠశాల ఏవో పోలిమాటి సుధాకర్, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు యూరియా

# కొరత రాకుండా కృషి

కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** పంట సాగులో రైతులకు యూరియా కొరత రాకుండా వ్యవసాయ శాఖ అధికారులు, ఎరువుల వ్యాపారులు, సహకార సంఘాలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. గురువారం రామచంద్రపురంలోని ప్రసన్న విగ్నేశ్వర ఫంక్షన్ హాలులో రామచంద్రపురం సబ్-డివిజన్ పరిధిలోని ఎరువుల వ్యాపారులు, సహకార సంఘాల సమన్వయ సమావేశంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాల మేరకు వాసంశెట్టి సత్యం పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ శాఖ అధికారులు దాళ్వా పంటకు అవసరమైన యూరియా రైతులకు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు ఎవరూ యూరియా కోసం అధైర్య పడవద్దని విడతల వారీగా పంటకు అవసరం మేర సరఫరా జరుగుతుందన్నారు. అలాగే ముందుగానే పంట విస్తీర్ణం మొత్తానికి కావాల్సిన యూరియా ఒకేసారి తీసుకుని నిల్వ ఉంచుకోవద్దని, దాని వల్ల అవసరమైన రైతులకు తగిన సమయంలో ఎరువులు అందని పరిస్థితులు ఏర్పడుతాయన్నారు. అలాగే ప్రైవేటు రిటైల్ ఎరువుల డీలర్ల సమస్యలు కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. రామచంద్రపురం ఏవో మణిదీప్ మాట్లాడుతూ సమన్వయంతో పనిచేసి ప్రతి రైతుకు యూరియా సరైన సమయానికి చేరేలా పనిచేద్దామని కోరారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అమ్రుత్, కె గంగవరం ఏవో సద్గురు మూర్తి, రామచంద్రపురం డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మేకా సురేష్, ప్రసన్న విఘ్నేశ్వర సత్తి వెంకటరెడ్డి, కె గంగవరం డీలర్, సెక్రటరీ పెదబాబు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవెల్లి శివ, సొసైటీ సిఈవో లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో దాగిన సృజనాత్మకతను ప్రోత్సహించాలి : ఏఎంఓ రాంబాబు



**రావులపాలెం, విశ్వంవాయిస్ న్యూస్ :** విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను గుర్తించి ప్రోత్సహించాలని సమగ్ర శిక్షా అకడమిక్ మానిటరింగ్ అధికారి పి.రాంబాబు పేర్కొన్నారు. రావులపాలెం బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ఎంఈవో-2 బి.శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రదర్శన అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధానోత్సవం రావులపాలెం బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఇన్‌చార్జ్ హెచ్ఎం శ్రీవాణి అధ్యక్షతన నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవంలో సమగ్ర శిక్షా అకడమిక్ మానిటరింగ్ అధికారి పి.రాంబాబు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ గొలుగూరి వెంకటరెడ్డి, బాలికల ఉన్నత పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ కె.సోమేష్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.సూర్యనారాయణరెడ్డి, ఎంఈవో-2 శ్రీనివాసరాజులు మాట్లాడుతూ ప్రశ్నించేతత్వాన్ని విద్యార్థులు అభివృద్ధి చేసుకోవాలన్నారు. ప్రతి విషయాన్ని విద్యార్థి స్థాయి నుంచి శాస్త్రీయ ధృక్కోణంలో ఆలోచన చేయాలన్నారు. శాస్త్రవేత్తలందరూ మొదట్లో సామాన్యులేనన్నారు. ఆలోచనా విధానంతోనే శాస్త్రవేత్తలుగా అభివృద్ధి చెందిన వైనాన్ని వివరించారు. అనంతరం మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో అద్భుత ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్లు పి.కనికిరెడ్డి, పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ కె.సోమేష్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.సూర్యనారాయణరెడ్డి తదితరులు ప్రారంభించారు. మండలంలోని పది జెడ్పీ ఉన్నత పాఠశాలలు, ఒక ప్రాథమికోన్నత పాఠశాల నుంచి ఏడు థీమ్స్‌లో 72 ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారు. ప్రదర్శన అనంతరం ఉత్తమ ప్రాజెక్టుల ఎంపికలో న్యాయ నిర్ణేతలుగా అధ్యాపకులు వై.విశ్వకనకం, కె.నాగేశ్వరరావులు వ్యవహరించారు. కార్యక్రమంలో జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎం.జానకీదేవి, నోడల్ జీహెచ్ఎం టి.శ్రీరామచంద్రమూర్తి, ప్రధానోపాధ్యాయులు వి.శేషకుమారి, సీహెచ్.శ్రీనివాస్, సైన్స్ ఉపాధ్యాయులు ఎన్.సుమన్, జి.ఇమ్మానియేల్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ మూర్తి, సీఆర్ఎంటీలు నాగరాజు, రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలకు వ్యవసాయం లాభసాటికి

# ఎస్‌బిఐ రుణాలను అందుపుచ్చుకోండి





**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** మండల పరిధిలో చెముడులంక శ్రీకృష్ణదేవరాయ కళ్యాణ మండపంలో మడికి, చెముడు లంక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీల శాఖల ఆధ్వర్యంలో డిసెంబర్ 8 నుండి 23వ తేదీ వరకు జరుగుచున్న అన్నదాతల మహోత్సవాల్లో భాగంగా రుణాల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆర్బిఓ చీఫ్ మేనేజర్ యు సాయి సర్వోత్తమ్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయ సాగు కొరకు ప్రైవేట్ వ్యక్తుల నుండి రుణాలు తీసుకొని అప్పులపాలు అవ్వద్దని ప్రభుత్వ రంగ సంస్థలైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రైతుల కొరకు తక్కువ వడ్డీకిచ్చే అనేక లాభసాటి రుణ పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు. పంట రుణాలే వ్యవసాయ యంత్రాలు, పౌల్ట్రీ ఫారంలు, నర్సరీ రంగాలకు అధిక మొత్తంలో రుణాలను ఇస్తున్నట్లు వెల్లడించారు అన్నదాతలకు వ్యవసాయం లాభసాటిగా సాగాలంటే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమకూరుస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే నాటు కోళ్ల ఫారం, పశువులకు 50 శాతం రాయితీతో రుణాలు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అనంతరం అన్నదాతలకు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ చీఫ్ మేనేజర్లు బి సత్యనారాయణరావు, బివి రాజు, మేనేజర్లు బి శ్రీనివాసు, ఎం వెంకటరమణ, రైతులు మల్లిపూడి ఉదయభాస్కరరావు, నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, కొత్తపల్లి మహావిష్ణు, కొత్తపల్లి దుర్గారావు, దొండపాటి సుబ్బరాజు, పాలూరి బుల్లబ్బాయి, అడబాల అన్నవరం, కొత్తపల్లి సూరిబాబు పలువురు రైతులు పాల్గొన్నారు.

సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ

# సంక్రాంతి సంబరాలపై సమీక్ష : ఎమ్మెల్యే బండారు



**ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** కేరళ తరహా పడవ పోటీలను మైమరిపించేలా ఆత్రేయపురంలో నిర్వహిస్తున్న సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ సంక్రాంతి సంబరాల ఏర్పాట్లకు సంబంధించి అన్ని శాఖల అధికారులు పూర్తి స్థాయిలో సంసిద్ధంగా ఉండాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సూచించారు. ఆత్రేయపురం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఆర్డీవో శ్రీకర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనవరి 11,12,13 తేదీల్లో ఈసారి నిర్వహించే గోదావరి ట్రోఫీ సంక్రాంతి సంబరాలకు ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయి సహకారం అందుతుందని తెలిపారు. జాతీయ స్థాయిలో నిర్వహించనున్న ఈ పోటీలను ప్రతిష్ఠాత్మకంగా, సురక్షితంగా, శ్రద్ధగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. స్థానికంగా ఏర్పాటు చేసిన ట్రోఫీ కమిటీతో పాటు ప్రభుత్వం సంయుక్తంగా ఈ సంబరాలను నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డ్రాగన్ పడవ పోటీలు, ఈతల పోటీలు, ఫుడ్ ఫెస్టివల్, అలాగే సినీ ఆర్కెస్ట్రా వంటి వినోద కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. గోదావరి తీర ప్రాంతం పర్యాటకానికి అనువుగా ఉన్నందున, ఈ సంబరాలను పర్యాటకోత్సవంగా కూడా అభివృద్ధి చేసేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. మన ఊరు మన పండుగ మన సంబరాలు అన్న భావనతో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కోరారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ కమిటీ సభ్యులు, ఎన్డీఏ కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని తమ సూచనలు, సహకారాన్ని తెలియజేశారు. గోదావరి గర్వాన్ని దేశవ్యాప్తంగా చాటేలా ఈ సంక్రాంతి సంబరాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కె.ఎస్.ఎస్. వెంకట్రామన్, తహశీల్దార్ పి.రాజేశ్వరరావు, ఆత్రేయపురం మండలం తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు కూనంపూడి రామకృష్ణం రాజు (తాడిపూడి బాబు), ముళ్ళపూడి భాస్కర రావు పి.యస్.రాజు,కాయల జగన్నాథం కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com



తెలుగు రాష్ట్రాలలో

# బీసీలకే డిప్యూటీ సీఎం పదవిని ఇవ్వాలి : నటుడు సుమన్



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో ఉన్న అన్ని బీసీ కులాల అభ్యున్నతికి ప్రభుత్వాలు పనిచేయాలని వారికి విద్యా, ఉద్యోగ, రాజకీయాలలో రిజర్వేషన్ కల్పించ డంతో పాటుగా ఉభయ తెలుగురాష్ట్రలలో బీసీ కులాలకే డిప్యూటీ సీఎం పదవిని కేటాయించాలని సీనియర్ సిని నటుడు సుమన్ పేర్కోన్నారు. కాకినాడలోని వీర కమల్ థియేటర్ ప్రాంగణంలో రాష్ట్ర బీసీ సంఘం ఆధ్వర్యంలో సంకల్ప సభ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వచ్చిన సుమన్కు రాష్ట్ర బబీసీ సంఘం నాయకులు పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ యనమదల రవి అద్యక్షత వహించగా సుమన్ ముఖ్య అతిథిగాను, రాష్ట్ర బీసీ సంఘం ప్రెసిడెంట్ శౌంటి నాగరాజు విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ భారత రాజ్యంగంలో బాబాసాహేబ్ అంబేద్కర్ బీసీ కులాలలకు రిజర్వేషన్ కల్పించిన స్వాతంత్రం వచ్చి 78 గడుస్తున్నా కొన్ని కులాలకు రాజ్యాధికారం దక్కలేదని అటువంటి కులాలను గుర్తించి వారికి రాజకీయ ప్రాదాన్యతను కల్పించేందుకు అన్ని రాజకీయపార్టీలు కృషి చేయాలన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రలలో బీసీల్లో అభ్యున్నతికి డిప్యూటీ సీఎం పదివిని ఇవ్వాలని కోరారు. రాష్ట్ర సంఘం ప్రెసిడెంట్ శౌంటి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని కులాలను కలుపుకుని కులాలకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ దక్కే విదంగా కృషి చేస్తానన్నారు. అనంతరం యనమదల రవి, శౌంటి నాగరాజు, సంఘం నాయకులు సుమన్కి సాలువాలు కప్పి భారీ గజ మాలలు వేసి ఘనంగా సత్కరించి బీసీ రత్న అవార్డును ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు కర్రి గోపాలకృష్ణ, మాకిరెడ్డి భాస్కర్ గణేష్ బాబు, రాయుడు నాగేశ్వరరావు, పెంకే రాజు, సర్పవరం గ్రామ సర్పంచ్ శీలం నాగేశ్వరరావు చిన్నా, కొండా వినాయక్, ఆవుపాటి ఉమాశంకర్, అనసూరి సతీష్, శివాజీ, బీసీ నాయకులు పెంకే వెంకటలక్ష్మీ, అనసూరి రాజకుమారి, శాంతి, కోటా నాగలక్ష్మీ, పెంకే శివప్రసాద్, రాష్ట్ర నాయి బ్రాహ్మణ ఉద్యోగుల సాంస్కృతిక సంఘం రాష్ట్ర కార్యదర్శి సత్యకుమార్ కాకినాడ జిల్లా అధ్యక్షులు విన్నకోట వెంకటేష్, గౌరవ అధ్యక్షులు కొమ్మన తాతారావు పెద్ద సంఖ్యలో బీసీ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# క్రీడా పోటీల పరాజితులు ఆత్మన్యూనతకు గురికావొద్దు

## భాష్యం బాలుర ఇంట్రా స్పోర్ట్స్ మీట్ ప్రారంభంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** క్రీడ ల్లోనూ, వివిధ రంగాల పోటీల్లోనూ గెలుపు ఓటములు సహజమనీ, పరాజితులు ఆత్మ న్యూనతకు గురికావొద్దని, ఓటమి నాటి నుంచి వాణిజ్యం వైపు పయనించడానికి కృషి చేయాలే తప్ప వెనుకబడి పోకూడదని విద్యార్థులకు సత్యప్రభ హితవు పలికారు. విద్యలోనైనా, క్రీడల్లోనైనా, మీరే రంగంలోని పోటీల్లోనైనా ఇదే విధానాన్ని పాటించాలని, విద్యా సంస్థలు, తల్లిదండ్రులు మీద పెట్టుకున్న ఆశలు, ఆకాం క్షలను నెరవేరుస్తూ విజయాలను కైవసం చేసుకోవాలని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పిలుపును ఇచ్చారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తి పూడిలోని భాష్యం విద్యా సంస్థలో భాష్యం వాలంపస్ అంతర్గత క్రీడల పోటీలు గురు వారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడలకు ఎమ్మెల్యే సత్యప్రభ జ్యోతి ప్రజ్వలన చేసి, జాతీయ జెండాను ఆవిష్కరించి, క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ఎమ్మెల్యే సత్య ప్రభ ప్రారంభించారు. భాష్యం పాఠశాల జెండాను భాష్యం ఈస్ట్ జోన్ వన్ జోనల్ ఇన్చార్జ్ వి.గోవిందరాజు, క్రీడా పతాకాన్ని కత్తిపూడి భాష్యం పాఠశాల ప్రిన్సిపాల్ ఈగల ధనఅర్జున్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఈగల ధనరాజ్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడారు. క్రీడలు క్రీడాకారుల శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో ఆవశ్యకమని పేర్కొన్నారు. ప్రతీ ఏడాదీ పాఠశాలల్లో క్రీడా పోటీలను నిర్వహించాలని, అందుకు అనువైన క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం కూడా నిర్దేశిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కాకినాడ జిల్లాలోని భాష్యం విద్యా సంస్థల 11 శాఖల నుంచి సుమారు 500 మంది విద్యార్థులను ఒకే చోటుకి తీసుకువచ్చి శాఖలు, జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయిల్లో ఈ క్రీడా పోటీలను నిర్వహించడం అభినంద నీయమన్నారు. భాష్యం ఈస్ట్ జోన్ వన్ జోనల్ ఇన్చార్జ్ వి.గోవిందరాజు మాట్లాడుతూ భాష్యం విద్యా సంస్థల చైర్మన్ భాష్యం రామ కృష్ణ ఆలోచన మేరకు భాష్యం పాఠశాలలో చదివే విద్యార్థులు అందరికీ వ్యాయామ విద్యను పాఠ్యప్రణాళికలో అంత ర్భాగం చేసి జూన్ నుండి జనవరి వరకూ బ్రాంచ్ లెవెల్, జోనల్ లెవెల్, సెంట్రల్ లెవెల్ గా భాష్యం వలంపస్ పేరుతో కబడ్డీ, కోకో, బ్యాట్మిం టన్, చెస్, క్యారమ్స్, క్రికెట్ క్రీడలను నిర్వ హిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ వెన్నా ఈశ్వరుడు( శివ), పూర్వపు తూర్పు గోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ పూర్వ ప్రచార కార్యదర్శి పర్వత సురేష్, మండల తెలుగు దేశం పార్టీ మాజీ అధ్యక్షుడు బద్ది రామారావు, భాష్యం 11 శాఖల విద్యా సంస్థల ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్, శ్రీనివాస్ గుప్తా, చంద్రశేఖర్, వేణు, అనిల్, సూర్య, దివాకర్, రంగబాబు, సత్యనారాయణ, భాస్కర్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్నికల ముందు ఒక మాట..

# ఎన్నికల తర్వాత ఒక బాట..

**ఇది చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య**
**మెడికల్ కళాశాలలో పిపిపి రద్దు చేసే వరకు సీపీఐ ఉద్యమం ఆగదు**
**అప్పులు ప్రజలకా? - సంపద కార్పొరేట్ వ్యక్తులకా....**
**మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ కాకినాడలో సీపీఐ ధర్నా....**




**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎన్నికల ముందు చంద్రబాబు, లోకేష్ బాబు మెడికల్ కాలేజీ సీట్లు పై అనేక మాటలు చెప్పారని జగన్ మెడికల్ సీట్లు అమ్ముకుంటున్నారని లోకేష్ బాబు ఆరోపించారని నేడు అధికారం లోకి రాగానే మొత్తం మెడికల్ కాలేజీలు ను అమ్మి వేస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు విమర్శించారు గురువారం మధ్యాహ్నం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మెడికల్ కళాశాల ల ప్రవేటు కరణ ను నిరసిస్తూ సీపీఐ కాకినాడ జిల్లా సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ ధర్నాను ఉద్దేశించి తాటిపాక మధు మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటుచేసే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ యత్నాలను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని ప్రభుత్వ వైద్య విద్య కళాశాలలను పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్షిప్ (పిపిపి) విధానంలో ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం: 590 తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మెడికల్ కళాశాలలు మార్కాపురం, మదనపల్లి, ఆదోని, పులివెందుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురం ప్రాంతాలలోని 10 నూతన ప్రభుత్వ వైద్య కళాశాలలను పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్షిప్ (పిపిపి) విధానంలో రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలను ప్రైవేటీకరణ ఆపాలి వైద్య విద్య కళాశాలలను పిపిపి విధానంలో ఏర్పాటు చేయడం ద్వారా రూ.3,700 కోట్ల అభివృద్ధి ఖర్చు, ఏటా రూ.500 కోట్ల నిర్వహణావ్యయం ఆదా అవుతుందంటూ ప్రభుత్వం చెబుతున్నప్పటికీ వాస్తవానికి ఈ విధానం దీర్ఘకాలికంగా రాష్ట్రానికి నష్టం కలిగిస్తుంది. సుమారు 60 ఏళ్లపాటు ప్రభుత్వ భూమి,వనరులు ప్రైవేటు సంస్థల చేతుల్లోకి వెళ్లి, వారికి ఆదాయవనరులుగా మారతాయి. వైద్య విద్య పూర్తిగా వ్యాపారపరమవుతుంది. మేనేజ్మెంట్ కోటా ద్వారా ఇచ్చే 25% సీట్లు (375) ఒక్కో సీటుకు దాదాపు రూ.50 నుండి 60 లక్షల వరకు వసూలు చేసే అవకాశం ఉంది. ఈ అధిక ఫీజు కారణంగా పేద, సామాన్య, మధ్యతరగతి విద్యార్థులు వైద్య విద్యకు పూర్తిగా దూరమవుతారు. ప్రైవేటు సంస్థల లాభాపేక్ష వల్ల వైద్య సేవల్లో నాణ్యత తగ్గడంతోపాటు, పేదవారికి ఉచిత వైద్య సేవలు అందని ద్రాక్షగా మారతాయి. పిపిపి విధానం కారణంగా రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, ఈడబ్ల్యు ఎస్ వర్గాలు సుమారు 55% వైద్య విద్య సీట్లను కోల్పోవడమే కాకుండా రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు రిజర్వేషన్ వర్తించేటువంటి 3,675 ప్రభుత్వ ఉద్యోగాలను కోల్పోయే పరిస్థితి ఎదురవుతుంది.నాబార్డ్ నిధులను వినియోగించి నిర్మించే వైద్య విద్య కళాశాలలను పిపిపి విధానంలో కార్పొరేట్ శక్తులకు లాభం చేకూర్చే విధంగా కట్టబెట్టడంనీ ఉపసంహరించుకోవాలి. విద్య, వైద్యం అనేవి ప్రభుత్వ ఆధీనంలో కొనసాగితేనే ప్రజలకు మేలు జరుగుతుంది, పేదల ఆరోగ్య సంరక్షణపట్ల ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరుతున్నాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఇప్పటికైనా స్పందించి తక్షణమే జివో నెం. 590 రద్దు చేయాలి. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పబ్లిక్-ప్రైవేట్-పార్టనర్షిప్ పేరుతో కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పగించే ప్రక్రియను రద్దు చేయాలి. రాష్ట్రంలోని పేద, సామాన్య, మధ్యతరగతి వర్గాల విద్యార్థులకు మేలుచేకూర్చేలా 10 నూతన మెడికల్ కాలేజీలను పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోనే నిర్మించి, నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కె బోడకొండ, సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు సాక రామకృష్ణ , ఏఐటీయూసీ నాయకులు రామయ్య, అనిల్, మధు కాట్ రాజు, కిషోర్ శ్రీను ఆనందరావు మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పద్మ అక్క, ఏఐవైఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వై బాబీ, జిల్లా సమితి సభ్యులు పీఎస్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఈట్ స్ట్రీట్‌లో

# సమస్యల పరిష్కారానికి చర్యలు

## ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ



**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ నగరంలోని ఈట్ స్ట్రీట్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు. గురువారం ఉదయం ఆయన ఈట్ స్ట్రీట్‌ను సందర్శించి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఈట్ స్ట్రీట్‌కు సంబంధించిన వ్యాపారస్తులు తమకు ఎదురవుతున్న సమస్యలను ఇంచార్జ్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. డ్రైనేజ్ ఏర్పాటు, త్రాగునీటి సౌకర్యం కల్పించడం, సరైన లైటింగ్ ఏర్పాటు చేయడం, మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని,అలాగే ఆదివారం రోజున ఈట్ స్ట్రీట్‌లో పారిశుధ్యాన్ని మెరుగుపరిచేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. వ్యాపారస్తుల సమస్యలపై ఇంచార్జ్ కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈట్ స్ట్రీట్‌లో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీచరణ్, వాటర్ వర్క్స్ డీఈ లక్ష్మీనారాయణ, ఈఈ ఆదినారాయణ, శానిటేషన్ సూపర్వైజర్ రాంబాబు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెనుగుదురు డ్రైన్‌లో

# పూడికతీత, గుర్రపు డెక్క తొలగింపు

## నీటి సంఘం అధ్యక్షులు తుమ్మలపల్లి గోవిందరాజులు



**కరప, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం పెనుగుదురు గ్రామంలో రైతులకు దళ్వా సాగుకు నీరు ఇబ్బంది లేకుండా చూడాలని ఎమ్మెల్యే నానాజీ ఆదేశాలతో పెనుగుదురు డ్రైన్ ను 200కెపాసిటీ జేసీబీ తో పూడిక తీయించడం జరుగుతుందనీ, రైతులకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించి రైతులకళ్ళలో ఆనందం చూడాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలియజేసారు ఈ కార్యక్రమం లో పెనుగుదురు నీటి సంఘం అధ్యక్షులు గోవిందరాజులు, జనసేన మండలం అధ్యక్షులు బండారు మురళీ, నీటి సంఘం ఉపా అధ్యక్షులు యమల వీరేంద్ర, మరియు కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# గరగ వారి పెదకార్యం ఆహ్వానము



**కాకినాడ రూరల్(కరప), విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ రూరల్ కరప మండలం వేళంగి గ్రామానికి చెందిన గరగ సత్యనారాయణ కుమారుడు జనసేన నాయకులు జమ్మి మాతృమూర్తి రామలక్ష్మి (10-12-25) ఇటీవల మరణించడం జరిగింది. కుటుంబ సభ్యుల సమక్షంలో శనివారం మా స్వగృహం నందు పెదకార్యం చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి మా బంధువులు సన్నిహితులు శ్రేయోభిలాషులు మా గ్రామస్తులు ప్రతి ఒక్కరూ రావలసిందిగా విశ్వం వాయిస్ పత్రిక ముఖంగా ఆహ్వానిస్తున్నాము.

# బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో ప్రపంచ ధ్యాన దినోత్సవం



**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీన సాయత్రం 5గంటల నుండి 8 గంటల వరకు ప్రపంచ ధ్యాన దినోత్యవంను సుమారు 5 వేల మందితో నిర్వహించనున్నామని రజనీ దీదీ తెలిపారు. గురువారం ఆమె తమ కార్యాలయంలో సమావేశంలోని విలేకరులతో మాట్లాడారు. వివేకానంద పార్కులో గల ఇండోర్ స్కేటింగ్ స్టేడియంలో ఈ కార్యక్రమం జరగనున్నదన్నారు. 21న శీతాంధకార రాత్రి సమయం అధికంగా ఉంటుందని ఈ సమయంలో ఆధ్యాత్మిక చింతన మేలు కలిగిస్తుందన్నారు. మానసిక శక్తి పెంపొందించుకునేందుకు ఈ ధ్యాన దినోత్సవం సాధనంగా ఉపయోగిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి రాజయోగ బోధకులు రజనీ దీదీ, రాధిక, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్రహ్మకుమారిస్ బాధ్యులు పాల్గొంటారని తెలిపారు. వర్తమాన సమయంలో ప్రతి ఒక్కరిలో మానసిక ఒత్తిడి, మానసిక అశాంతి, నకారాత్మక ఆలోచనలు, సమస్యలను తట్టుకోవడానికి ఈ ధ్యానం చాలా అవసరమన్నారు. ప్రతిఒక్కరు సమిష్టిగా ఆలోచించి తమ జీవితంలో ధ్యానం తప్పనిసరి ప్రక్రియగా చేసుకోవాలని సూచించారు. ఏదైనా ఒక మంచి అలవాటు 21 రోజులు చేస్తే అది మన జీవిత భాగం అవుతుందని ఉద్దేశించారు. ప్రతి ఒక్కరు సకారాత్మక ఆలోచనలను సృష్టించగలరని అప్పుడే మానసికంగా, శారీరకంగా, ఆరోగ్యం వంతులు కాగలరని ఐక్యరాజ్య సమితి 2024లో దీనిని ప్రపంచ ధ్యాన దినోత్సవంగా ప్రకటించిందన్నారు. బ్రహ్మ కుమారీస్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వంటి సంస్థల నేతృత్వంలో ముఖ్య కార్యక్రమాలు జరుపుతున్నారని, అందులో భాగంగా ఈనెల 21న కాకినాడలో బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో సుమారు 5000 మంది తో ఈ కార్య కార్యక్రమం జరుగునని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్రహ్మ కుమారీస్ ఇన్చార్జి రజనీ దీదీ తెలిపారు.

# దేశంలో క్యాన్సర్ ఆసుపత్రుల విస్తరణకు కేంద్రం చర్యలు

**విశాఖ 'హోమి భాభా' క్యాన్సర్ ఆసుపత్రి విస్తరణకు ప్రతిపాదనలు**
**ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ప్రశ్నకు కేంద్రమంత్రి లిఖితపూర్వక సమాధానం**



**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** దేశంలో నానాటికి పెరుగుతున్న క్యాన్సర్ మహమ్మారిని అరికట్టడంతో పాటు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు దేశంలో ప్రైవేట్ భాగస్వామ్యంతో దశలవారీగా క్యాన్సర్ ఆసుపత్రులను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర పబ్లిక్ గ్రీవెన్స్, ప్రధాని కార్యాలయ శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. దేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో క్యాన్సర్ ఆసుపత్రుల నిర్వహణ, రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై గురువారం కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. టాటా మెమోరియల్ సెంటర్(టీఎంసీ) భాగస్వామ్యంతో దేశంలో పలు ప్రాంతాల్లో క్యాన్సర్ ఆసుపత్రుల ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖలో హోమి భాభా కేన్సర్ హాస్పిటల్ %ఈ%రీసెర్చ్ సెంటర్ ఇప్పటికే పూర్తిస్తాయి సమగ్ర క్యాన్సర్ ఆసుపత్రిగా సేవలందిస్తుందని తెలిపారు.2022లో రూ.556.58 కోట్ల వ్యయంతో అణుశక్తి శాఖ ఆధ్వర్యంలో టాటా మెమోరియల్ సెంటర్ నెలకొల్పిన ఈ ఆసుపత్రిలో అదునాతన క్యాన్సర్ వైద్య సేవలు అందుతున్నాయని, భవిష్యత్తులో ఆసుపత్రిని మరింత విస్తరించే ప్రతిపాదన ఉందన్నారు. ఏపీ లో రంగరాయ వైద్య కళాశాల తో పాటు మరో 18 ప్రభుత్వ, ప్రైవేటు కేన్సర్ ఆసుపత్రులు నేషనల్ కేన్సర్ గ్రిడ్( టీ ఎమ్ సి సి జి) కింద రిజిస్టర్ అయ్యాయని కేంద్ర మంత్రి వివరించినట్లు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

# ఏసీబీ అధికారుల మెరుపు దాడి

**లంచం కేసులో జిల్లా బీసీ సంక్షేమ అధికారి సహా ముగ్గురు అరెస్టు**



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కుటుంబ పెన్షన్ ఖరారు, కారుణ్య నియామకం కోసం లంచం డిమాండ్ చేసి స్వీకరించిన కేసులో జిల్లా బీసీ సంక్షేమ అధికారి సహా ముగ్గురిని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం అడవిపేట గ్రామానికి చెందిన గెద్దాడి చక్రవర్తి ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదైంది. ఫిర్యాదు తండ్రి గెద్దాడి అంబేద్కర్ గత జూలై 23న అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన ఐ.పోలవరం మండలంలోని బీసీ సంక్షేమ హాస్టల్‌లో కుక్‌గా పనిచేశారు. ఆయన మృతిచెందిన అనంతరం కుటుంబ పెన్షన్ ఖరారు చేయడం, ఫిర్యాదుదారి సోదరుడు గెద్దాడి ధర్మ తేజకు కారుణ్య నియామకం కల్పించేందుకు జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఎం లల్లి, సీనియర్ అసిస్టెంట్ కారపు ఎస్ఎస్ ప్రసాద్ కలిసి 60 వేల లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ తెలిపింది. అందులో మొదటగా 40 వేలు ఇవ్వాలని కోరారు. లంచం ఇవ్వడానికి నిరాకరించిన ఫిర్యాదుదారు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా, గురువారం కాకినాడలోని జిల్లా బీసీ సంక్షేమ కార్యాలయంలో ప్రైవేట్ మధ్యవర్తిగా వ్యవహరించిన రిటైర్డ్ ఉద్యోగి యాదల సత్యనారాయణ ద్వారా 40 వేల లంచం తీసుకుంటున్న సమయంలో ముగ్గురినీ ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం వారిని అరెస్టు చేశారు. నిందితుల నివాసాలు, కార్యాలయాల్లో సోదాలు కొనసాగుతున్నాయి. అరెస్టు చేసిన వారిని రాజమహేంద్రవరం ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం ముందు హాజరుపరచనున్నట్లు అధికారులు తెలిపారు. లంచం లేదా అవినీతికి సంబంధించిన సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 1064, మొబైల్ నంబర్ 94404 40057, లేదా complaints-acb@ap.gov.inకు తెలియజేయాలని ఏసీబీ అధికారులు ప్రజలను కోరారు.

# జిజిహెచ్‌లో 20 నుండి రెండు రోజులు గ్రహణపు తొర్రి శస్త్రచికిత్సల శిబిరం




**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ప్లాస్టిక్ సర్జరీ విభాగాధిపతి డా.రత్నభూషణ్ ఆధ్వర్యంలో మిషన్ స్మైల్ సంస్థ సహకారంతో డిసెంబర్ 20 నుండి 23, 2025 వరకు చీలిక పెదవి మరియు చీలిక అంగిలి లోపాల సవరణ శస్త్రచికిత్స శిబిరం నిర్వహించనున్నట్లు జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.లావణ్య కుమారి తెలిపారు. ఈ శస్త్రచికిత్స శిబిరం ద్వారా అవసరమైన పిల్లలు మరియు బాధితులకు ఉచితంగా నిపుణులైన వైద్యుల చేత చికిత్స అందించబడుతుంది. చీలిక పెదవి మరియు అంగిలి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ శిబిరానికి హాజరవ్వదలచిన వారు ముందస్తుగా నమోదు చేసుకోవాలని, వివరాలకు 9954154017 నంబర్‌ను సంప్రదించాలని సూపరింటెండెంట్ సూచించారు.



# పిపిపి విధానానికి, ప్రైవేటీకరణకు జగన్‌కి అర్థం తెలీదు

**కావాల్సినంత యూరియా ఉన్నా సరే దుష్ప్రచారమా - ధాన్యం కొనుగోళ్లు అద్భుతంగ సాగుతుంటే విమర్శలా**
**విలేకరుల సమావేశంలో అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారాలకు జగన్ మోహన్ రెడ్డి తెరతీశారని అసత్య ప్రచారాలు చేయడంలో ఆయనిది అందవేసిన చేయి అని అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విమర్శించారు. గతంలో వివేకానంద రెడ్డిని హత్య చేయించి ఆ నేరాన్ని చంద్రబాబుపై నెట్టిన వైనం చూస్తే అబద్ధాలు చెప్పడంలో జగన్మోహన్ రెడ్డి దిట్ట అని మనకు అర్థమవుతుందని ఆయన అన్నారు. ఇప్పుడు మూడు అంశాలలో ఆయన తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు. రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, ఎటువంటి కొరత ఉండదని స్పష్టం చేసారు. రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. తూర్పుగోదావరి జిల్లా విషయానికొస్తే ఈ రబీ సీజన్ కు కావలసిన యూరియా 58,950 మెట్రిక్ టన్నులని, మూడు విడతలుగా ఒక్కో రైతుకు ఎకరానికి మూడు బస్తాలు చొప్పున అందజేస్తున్నట్లు రామకృష్ణారెడ్డి తెలిపారు. మొదటి విడతలో 20వేల మెట్రిక్ టన్నులు రైతులకు అందజేయవలసి ఉండగా ఈరోజు ప్రభుత్వం 18,662 మెట్రిక్ టన్నులు సేకరించి అందులో 13,840 మెట్రిక్ టన్నుల యూరియాను ఇప్పటికే రైతులకు విక్రయించిందని, మిగిలింది వ్యవసాయ శాఖ దగ్గర సంసిద్ధంగా ఉందని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి అన్నారు. మొత్తంగా కావలసిన 58950 మెట్రిక్ టన్నుల యూరియాను ప్రోక్యూర్ చేయడానికి ప్రభుత్వం సంసిద్ధంగా ఉందన్నారు. అదనంగా నిల్వలు ఉన్నప్పటికీ యూరియా దొరకదు, దొరకదు అంటూ జగన్మోహన్ రెడ్డి అండ్ కో ఒక ఆందోళనకర వాతావరణాన్ని సృష్టించేందుకు ప్రయత్నాలు చేస్తోందని ఆయన మండిపడ్డారు. డీఏపీ 8564 టన్నులు ఈ సీజన్ కి అవసరం ఉంటే 5530 మెట్రిక్ టన్నులు ప్రభుత్వ యంత్రాంగం దగ్గర నిల్వ ఉందని, అందులో 3199 టన్నులు రైతులకు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఎరువులకు సంబంధించి పెద్ద ఎత్తున సబ్సిడీ అందిస్తుంది. 45 కేజీల యూరియా బస్తా రూ 2503 తయారీ ధర అయితే రైతుకు రూ 267 లకి ఇస్తోందని, ఒక్కో బస్తా కి 2230 రూపాయలు కేంద్రం సబ్సిడీ ఇస్తోందని, 50 కేజీల డీఏపీ బస్తా 3771 రూపాయలు అయితే 1311 రూపాయలకే రైతులకుఇస్తోందంటే, దీనిపై సబ్సిడీ 2422 రూపాయల సబ్సిడీని కేంద్రం భరిస్తుందని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి చెప్పారు. ఇంత చక్కగా ప్రభుత్వం యూరియాను సరఫరా చేస్తూ ఉంటే యూరియా దొరకట్లేదు అంటూ జగన్మోహన్ రెడ్డి అండ్ కో తప్పుడు ప్రచారం నిర్వహిస్తూ రైతులలో ఆందోళన సృష్టిస్తున్నారని ఆయన విమర్శించారు. రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు జరుగుతోందని, మంగళవారం నాటికి 25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొనుగోలు చేసి, 3.79 కోట్ల మంది రైతులకు 5683 కోట్ల రూపాయలు చెల్లించినట్లు ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి చెప్పారు. 50 లక్షల టన్నులు కొనుగోలు చేయాలనే లక్ష్యంగా ప్రభుత్వం ఉందన్నారు. సీఎంఆర్ కు అమ్మిన ధాన్యానికి నాలుగు గంటల లోపే రైతులు ఖాతాలో డబ్బు జమవుతోందన్నారు. ఈ క్రాఫ్ చేయించుకోని రైతులు సీఎంఆర్ కు కాకుండా బయట మార్కెట్లో అమ్ముకోవడాన్ని బూచిగా చూపించి ధాన్యానికి మద్దతు ధర లభించడం లేదంటూ వైసీపీ నాయకులు ప్రచారం చేయడం దారుణమన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ధాన్యం అమ్మిన తర్వాత ఎన్ని నెలలకు రైతులకు డబ్బు జమ అయ్యేదో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేసారు. దాదాపు ఆరేడు నెలలకు కూడా డబ్బు అందని పరిస్థితి ఉండేది. వైసీపీ ప్రభుత్వం దిగేనాటికి 1654 కోట్ల రూపాయలు బకాయిలు పెట్టి పోయిందని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండు విడతలుగా ఆ బకాయిలను చెల్లించిందని ఆయన గుర్తుచేసారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ అని ప్రచారం చేస్తున్న జగన్మోహన్ రెడ్డి కి పి పి పి మోడల్ కి ప్రైవేటీకరణకి తేడా తెలియదని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ఎద్దేవా చేసారు. ఈరోజు పిపిపి మోడల్ అనేది కొత్త కాదు వాజపేయి హయాంలో నేషనల్ హైవే లను ఈ మోడల్ లోనే అభివృద్ధి చేశారని, పోర్టులు హార్బర్లు అనేకం ఈ మోడల్ లోనే అభివృద్ధి చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాం నుండి వైద్య ఆరోగ్య శాఖలోని మందుల సరఫరా నుండి అనేక అంశాలు పిపిపి మోడల్ లోనే జరుగుతున్నాయని పిపిపి మోడల్ అంటే ప్రైవేట్, పబ్లిక్ పార్ట్నర్షిప్ ఆ విషయం తెలియకుండా ప్రైవేటీకరణ అంటూ ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు. కోటి సంతకాల సేకరణను ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ఎద్దేవా చేస్తూ, కుడి చేత్తో, ఎడమచేత్తో సంతకాలు పెట్టలేక చస్తున్నామంటూ వైసీపీ నాయకులే విసుక్కుంటున్నారని అన్నారు. ప్రజలు సంతకాలు చేయలేదని, కేవలం వైసీపీ కార్యకర్తల చేతనే సంతకాలు చేయించుకుంటూ కోటి మంది వ్యతిరేకించారని ప్రకటనలు గుప్పిస్తున్నారని ఆయన విమర్శించారు. 17 మెడికల్ కాలేజీలకు కనీసం 5000 కోట్లు వీటి నిమిత్తం అవసరమని, అంత మొత్తం సేకరించడం సాధ్యం కాకపోవడంతోనే రాష్ట్ర ప్రభుత్వం పిపిపి మోడల్ లో ముందుకు వెళ్లాలని నిర్ణయించిందన్నారు. అలాగే యాన్యువల్ మెయింటెనెన్స్ ఒక్కొక్క దానికి 100 కోట్లు చొప్పున 1700 కోట్లు అవసరం అవుతుందని, అందుకే ప్రైవేటు భాగస్వామ్యం తీసుకోవాలని నిర్ణయించుకుందని, 33 సంవత్సరాలు వాళ్లు పెట్టిన మొత్తాన్ని రికవరీ చేసుకుని తర్వాత ప్రభుత్వానికి అప్పగిస్తారని ఆయన తెలిపారు. అలాగే ఇప్పుడు నిర్వహిస్తున్న అనేక మెడికల్ కాలేజీలో సీట్ల భర్తీ అంశం మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చేతుల్లోనే ఉంది తప్ప ప్రైవేట్ చేతుల్లో లేదని ఆయన పేర్కొంటూ వీటికి అదే విధానం ఉంటుందన్నారు.

**పోలవరంపై శ్వేతపత్రం ప్రకటించి**

# ప్రజలలో భయం పోగొట్టాలి

**-గతంలో డయా ఫ్రమ్ వాల్ ఎందుకు కొట్టుకుపోయింది - ఇప్పుడు అదే ప్రదేశంలో కడుతున్నపుడు గ్యారంటీ ఉందా**
**పివోయి నివేదిక అడిగితె కాపీరైట్ వర్తిస్తుందనడం వింతగా ఉంది - విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీ అరుణ్ కుమార్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** పోలవరం ప్రాజెక్ట్‌పై ఉన్న సందేహాలను నివృత్తి చేయాలనీ మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ కోరారు. గతంలో 448కోట్ల రూపాయలతో కట్టిన డయా ఫ్రమ్ వాల్ కొట్టుకు పోగా, ఇప్పుడు 990కోట్ల కోట్లతో మళ్ళీ కడుతున్నారని ఆయన ప్రస్తావిం చారు. చంద్రబాబు హయాంలో కట్టిన ఈ నిర్మాణం జగన్ అధికారంలోకి వచ్చాక వరదలకు కొట్టుకుపోయిందని ఆయన గుర్తుచేశారు. అసలు గతంలో కట్టింది ఎందుకు కొట్టుకుపోయిందో చెప్పాలన్నారు. స్థానిక ప్రకాశం నగర్ ధర్మంచర కమ్యూనిటీ హాలుపైన గల బుక్ బ్యాంకులో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ అల్లు బాబి తో కల్సి గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అప్పుడు ఏ కంపెనీ కట్టిందో ఇప్పుడు అదే కంపెనీ కడుతోందని, గతంలో ఏ అధికారులు ఉన్నారో వాళ్లే జగన్ హయాంలో కొనసాగరని, ఇప్పుడు కొనసాగుతున్నారని అరుణ్ కుమార్ అన్నారు. మళ్ళీ కడుతున్నందున అసలు ఇది ఎవరి నిర్ణయమని ఆయన ప్రశ్నించారు. ఇంత పెద్ద డామేజి జరిగితే విచారణ జరిపించారా, ఎందుకిలా జరిగింది, మళ్ళీ ఉంటుందా పోతుందా అనే అనుమానం నివృత్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. విశాఖకు చెందిన రమేష్ అనే న్యాయవాది ప్రతిసారి ఆర్టిఐ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతూ ఉంటాడని అరుణ్ కుమార్ ప్రస్తావిస్తూ, వివరాలు ఇవ్వకపోవడంతో అప్పీల్ కి వెళ్లాడని, దాంతో యితడు ఇలాగే అడుగుతూ ఉంటాడని వేరేపనిలేదని సెంట్రల్ కమిషన్ కి సమాధానం ఇవ్వడంతో అతడికి అదే పని అయినా రిప్లై ఇవ్వడమే మీ పని సెంట్రల్ కమిషన్ స్పష్టంచేసిందని వివరించారు. అతడు అన్నింటిపై ఆర్టిఐ వివరాలు అడగడం, వాటిని తనకు కూడా పంపిస్తూ ఉంటాడని ఆయన తెలిపారు. పోలవరం మీద ప్యానల్ ఆఫ్ ఎక్స్ పర్ట్స్ (పివోయి) కమిటీ వేస్తే, ఆ కమిటీ పోలవరం దగ్గర పరిశీలించి అక్టోబరు నెలలో ఒక నివేదిక ఇచ్చింది. కమిటీ వచ్చి వెళ్లినట్లు, ప్రభుత్వానికి రిపోర్ట్ ఇచ్చినట్లు పత్రికల్లో వచ్చినప్పటికీ ఆ నివేదికలో ఏముందో వెల్లడి కాలేదు. దాంతో ఆ నివేదిక కాపీ ఇప్పించాలని న్యాయవాది రమేష్ సమాచార హక్కు చట్టం కింద అడిగాడని అరుణ్ కుమార్ పేర్కొన్నారు. అయితే ఆ నివేదిక ప్రభుత్వానికి ఇచ్చిందని, దాన్ని ఎవరికైనా ఇస్తే కాపీ రైట్ చట్టం కిందకి వస్తుందని రిప్లై ఇచ్చారని ఆయన వాపోయారు. యండమూరి వీరేంద్ర నాథ్, యద్దనపూడి సులోచన రాణి వంటివాళ్ళు కథ రాసుకుంటేనే మరొకటో అయితే కాపీ రైట్ అని విన్నాం గానీ కమిటీ నివేదికకు ఇది ఎలా వర్తిస్తుందో ఎక్కడ వినలేదని ఆయన అన్నారు. పివోయి కమిటీ వాళ్ళు చెప్పకుండా ఎలా ఇస్తాం అంటూ కాపీరైట్ వర్తిసుందనడం ఆశ్చర్యంగా ఉందన్నారు. నిజానికి ఆ నివేదికలో ఏమీ ఉండదని, సాధారణంగా ప్రభుత్వం చెప్పినట్టే రాస్తారని అయినా ఎందుకు ఇలా అన్నారో అర్థం కావడం లేదన్నారు. 2019లో పెంటపాటి పుల్లారావు అనే వ్యక్తి గ్రీన్ ట్రిబ్యునల్ లో వేస్తె, పునరావాసం పూర్తికాకపోవడం వలన కన్నాలు పూడ్చలేకపోయామని, ఇలా పూడ్చకపోవడం అప్పట్లో అవసరం అయిందని ప్రభుత్వం అఫిడవిట్ ఇచ్చింది. నిజానికి పూడిస్తే ముంపు ప్రాంతాలు మునిగిపోతాయి. అందుకే మాకు పరిహారం ఇచ్చి మమ్మల్ని ఇక్కడ నుంచి తరలించకుండా పూడ్చడానికి కుదరదని కూడా అక్కడివాళ్లు గొడవ చేసారు' అని ఆయన వివరించారు. కాపర్ డాం లో కన్నాల కారణంగానే డయా ఫ్రమ్ వాల్ పోయిందని కేంద్ర జలశక్తి వాళ్ళు ఆర్టి ఐ లో దానికి సమాధానం ఇచ్చారని ఆయన తెలిపారు. కాపర్ డాం వలన మునిగిపోదని ధవళేశ్వరం సర్కిల్ వాళ్ళు అప్పట్లో ఇచ్చిన నివేదిక కూడా రమేష్ కి వచ్చిందన్నారు. కన్నాలు పూడిస్తే ముంపు ప్రాంతవాసులు ఊరుకోరని, పూడ్చకపోవడం వలన డయా ఫ్రమ్ వాల్ కొట్టుకుపోయిందని తెలుస్తోందని, అయితే ముందు ముందు ఇంకా పెద్ద వరదలు వస్తే ఇలాంటి ప్రమాదం ఉంటుందా అనేది తేల్చాల్సి ఉందని అరుణ్ కుమార్ అన్నారు. నేను ఎంపీగా ఉండగా విశాఖకు చెందిన శివాజీరావు అనే ప్రొఫెసర్ నాకు ఫోన్ చేసి తప్పు చేస్తున్నారు పోలవరం కడితే రాజమండ్రి ఏలూరు అన్నీ కొట్టుకుపోతాయి. పూర్తిగా ఇసుక ప్రదేశం అక్కడ కట్టినా ఆగదు అని హెచ్చరించేవారని ఆయన గుర్తుచేసుకున్నారు. అయితే అప్పట్లో సీతాపతిరావు లాంటి నిపుణుల దృష్టికి ఈ విషయం తీసుకెళ్తే ఇప్పుడు టెక్నాలజీ మారిపోయిందని, అందుచేత ఇబ్బంది లేదని చెప్పారని ఆయన అన్నారు. వాల్ కొట్టుకుపోవడనికి మానవతప్పిదమా, సాంకేతిక కారణమా చెప్పాలి కదా అని అరుణ్ కుమార్ అడిగారు. ఇక సి లెవెల్ కన్నా ఎత్తులో బెడ్ లెవెల్ ఉండాలని , గోదావరి కింద బెడ్ పైన ఇసుక వేసి, ఆ ఎత్తులో డాం కడతారని అరుణ్ కుమార్ పేర్కొంటూ గతంలో 8.32మీటర్ల ఎత్తులో నిర్మాణం చేయాలని ఉంటె ఇపుడు 15. 5మీటర్ల ఎత్తులో ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డాం (ఈ సి ఆర్) కడుతున్నారని, బెడ్ లెవెల్ కి గ్యాప్ రెట్టింపు అయిందని అన్నారు. పాతవాటిలో 15. 5మీటర్ల ఎత్తు అనేది ఎక్కడా లేదని, ఈ విషయం మొన్న పత్రికల్లో చూశానని ఆయన అన్నారు. ఇంతమంది ఇంజనీర్లు ఉండికూడా వాల్ ఎందుకు కొట్టుకుపోయిందో చెప్పకుండా రహస్యంగా ఎందుకని అరుణ్ కుమార్ ప్రశ్నించారు. అందుకే రాజమండ్రిలో గానీ, ధవళేశ్వరం లో గానీ ఒక విస్తృత సమావేశం పెట్టి మీడియా సమావేశంలో ఈ ప్రాజెక్ట్ పై సందేహాలు నివృత్తి చేయాలనీ ఆయన కోరారు. ముందుగానే ప్రశ్నలు రాసి ఇమ్మని వాటికీ సమాధానాలు ఇస్తే, అనవసర ప్రశ్నలకు ఆస్కారం ఉండదని ఆయన అన్నారు. గతంలో ఎన్నో శ్వేతపత్రాలు ప్రభుత్వం ప్రకటించిందని ఆయన గుర్తుచేస్తూ పోలవరం ప్రాజెక్ట్ సందేహాల నేపథ్యంలో శ్వేతపత్రం ప్రకటించాలని అరుణ్ కుమార్ కోరారు.

**పోలవరం నిర్వాసితుల పొలాల షెడ్యూల్ రేటు బహిర్గతం చేయాలి**

పోలవరం నిర్వాసితుల పొలాలకు ఇచ్చే షెడ్యూల్ రేటు బహిరంగంగా ప్రకటించి, దళారులకు అవకాశం లేకుండా చూడాలని అరుణ్ కుమార్ కోరారు. ఈమేరకు సంబంధిత రైతులతో కల్సి ఆయన మాట్లాడుతూ స్పెషల్ కలెక్టర్ స్పందించి, పోలవరం కోసం సేకరించే పొలాలకు ధర ఇది అని ప్రకటించాలన్నారు. లేదంటే దళారుల ప్రమేయంతో రైతులు ఇబ్బంది పడతారని ఆయన అన్నారు.

**హిందూ ధర్మ పరిరక్షణకు**

# ప్రతి హిందువు కృషి చేయాలి : కంబాల

**అన్న వితరణకు 500 కేజీల బియ్యం, 50వేల రూపాయలు విరాళం**



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** రానున్న రోజుల్లో హిందూధర్మ పరిరక్షణకు ప్రతి హిందువు కృషి చేయాలని విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. గురువారం కోరుకొండ గాంధీ విగ్రహం వద్ద కొలువైయున్న భక్తాంజనేయస్వామి ఉత్సవాలలో భాగంగా భక్తులకు భారీ అన్న సమారాధనకు కంబాల 500 కేజీల బియ్యాన్ని, 50వేల రూపాయలు నగదును కమిటీ సభ్యులకు అందజేశారు. కంబాల భక్తాంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కంబాల మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, యోగి ఆదిత్యనాథ్ వీరోచితం కారణంగానే భారతదేశం ప్రశాంతంగా ఉందన్నారు. ముస్లింలు బంగ్లాదేశ్ వంటి దేశాల్లో హిందువుల పై లవ్ జిహాద్,భూ జిహాద్ పేరుతో చాలా వికృతమైన దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో హిందువులపై మరిన్ని దాడులు జరిగే అవకాశం ఉందని, హిందువులు ఏకతాటిపైకి వచ్చి వారి పరిరక్షణతో పాటు హిందూధర్మ పరిరక్షణకు నడుం బిగించాలన్నారు. రాజానగరం, జగ్గంపేట, అల్లూరి జిల్లాల ప్రజలకు ఇప్పుడు ఏ అవసరం ఉన్న ఆదుకోవడానికి తాను సిద్ధంగా ఉంటానన్నారు. రామనామం చాలా శక్తివంతమైనదని, రామనామ స్మరణ మానవ జన్మకు ముక్తి ప్రసాదిస్తుందన్నారు. ఆలయకమిటీ ఆధ్వర్యంలో కంబాలకు గజమాలవేసి, సాల్వతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పెద్దింటి అరుణ్ ప్రసాద్, రామసేన సభ్యులు, ఆకుల బాపిరాజు, పలకంశెట్టి శ్రీను, చింతల దేవి కన్నారావు, పి అన్నమయ్య, పసుపులేటి వెంకన్న, ముత్యం గిరి, కర్రీ పెంటాజి, జలుదు సుబ్రహ్మణ్యం లావణ్య, నాగా రమేష్ వీరాంజలి, గరగ శ్రీధర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కందకం శ్రీను అనుచరుల నుంచి ప్రాణరక్షణ కల్పించాలి

**మీడియా సమావేశంలో మత్స్యకార మహిళ కార్మికులు విజ్ఞప్తి**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కందకం శ్రీను అనుచరుల నుంచి ప్రాణరక్షణ కల్పించాలి అని మత్స్యకార సంఘ మహిళా మధురబోయిన నాగమణి పేర్కొన్నారు. స్థానం ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో గురువారం మత్స్యకార మహిళలు మీడియా సమావేశం నిర్వహించారు. మధురబోయిన నాగమణి మాట్లాడుతూ గోదావరి బెస్త సంఘం 200 మహిళలు, పురుషులు చేపల వ్యాపారం జీవనాధారంగా జీవిస్తూ తమ పిల్లలను చదివించుకుంటున్నామ న్నారు. తమ కుమారుడు సాయి ముత్తూట్ ఫైనాన్స్ లో రికవరీ ఏజెంట్ గా పని చేస్తున్నాడని, విధుల్లో భాగంగా మీద ఈనెల 28వ తేదీన కోటగుమ్మం వద్ద కంపెనీలో అప్పు తీసుకున్న రమణమ్మ అనే మహిళ ఇంటికి వెళ్లి వాయిదాలు చెల్లించాలని ఆడగ్గా దురాషేలాడి కొట్టారన్నారు.ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం వెళ్లి తిరిగి వస్తుండగా మళ్లీ కందకం శ్రీను అలియాస్ పి శ్రీను, రమణమ్మ భర్త హెూంగార్డు చిన్ని లక్ష్మణరావు, న్యాయవాది పి నాగరాజు అనుచరులు కత్తులు కత్తులు ఇనప రాడ్లు కుమారుడిపై దాడి చేశారని వివరంగా కొట్టి గాయపరిచారని తెలిపారు. దాంతో త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో తమపై హత్యాయత్నం కేసు కేసు పెట్టగా, తమపై కౌంటర్ కేసు కూడా పోలీసులు కేసు నమోదు చేశారని వాపోయారు. కే శ్రీను అనుచరుల నుంచి తమ కుటుంబానికి ప్రాణహాని ఉందని పోలీసు ఉన్నత అధికారులు రక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.కే శ్రీను అనే వ్యక్తి కొంతమంది రౌడీ మూకాలను పోషిస్తూ కోటగుమ్మం ,రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద సుమారు 180 పెట్టి షాపుల నుంచి, పార్కింగ్ ప్రాంతాలను సీజనల్ వ్యాపారులకు రోజువారి అద్దె ప్రాతిపదికన అమ్ముకుంటూ లక్ష లక్షల రూపాయలు అక్రమంగా వసూలు చేస్తున్నాడని ఆరోపించారు.ఈ సమావేశంలో ఎట్ల సత్యవతి ,లోయ దుర్గ భవాని,ధనలక్ష్మి,గొల్ల శాంతి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్‌కు అంతరాయం : నటరాజన్



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** కోరుకొండ సబ్ స్టేషన్ పరిధిలోని 33/11 కేవీ మండల హెడ్ క్వార్టర్ ఫీడర్, నరసింహస్వామి కొండ వద్ద ఫీడర్ మరమత్తులు నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు రాజమహేంద్రవరం విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ నటరాజ్ ఒక ప్రకటన విడుదల చేశారు. శనివారం కోరుకొండ మండలంలో విద్యుత్ మరమ్మతుల నిమిత్తం పశ్చిమ గోనగూడెం, జంబుపట్నం, కోరుకొండ, కాపవరం గ్రామాలకు ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు ఆసౌకర్యమును గమనించి, విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.

**భీమా రంగంలో ఎఫ్‌డిఐ పెంపునకు**

# వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ఈ రోజు ఆమోదించిన బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ( ఎస్.డి.ఐ) 100 శాతం పెంపు, బీమా చట్టాల (సవరణ) భారత ప్రజల పొదుపునకు, ఆర్థిక స్వావలంబనకి మేలు చేసేవి కావని ఇన్స్యూరెన్స్ కార్పోరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ రాజమండ్రి డివిజన్ ప్రధాన కార్యదర్శి కా యమ్.కోదండరామ్ విమర్శించారు.బీమా రంగంలో విదేశీ పెట్టుబడులు పెంపునకు వ్యతిరేకంగా బ్యాంకింగ్ ఉద్యోగులు కూడా తమతో నిరసన ప్రదర్శన లో సంఘీభావం గా పాల్గొంటున్నారని, కోదండరామ్ తెలిపారు. ఎల్ఐసి లో క్లాస్-1 అధికారులు, క్లాస్-3 ఉద్యోగులు కలిసి రాజమండ్రి డివిజనల్ ఆఫీసు ముందు గురువారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భ లో నాయకులు యమ్.కోదండరామ్, మాథ్యూస్, వీరకిషోర్, పద్మావతి మాట్లాడారు.విదేశీ భాగస్వాములతో కూడిన పెద్ద సంఖ్యలో ప్రైవేట్ బీమా కంపెనీలు జీవిత,సాధారణ బీమా రంగాలలో పనిచేస్తున్నాయని,ఈ కంపెనీలు తమ వ్యాపారాలను నడపడానికి మూలధనం ఎప్పుడూ ఒక ఆటంకం కాలేదని వాస్తవానికి, బీమా రంగంలో మొత్తం ఎఫ్‌డిఐ, వినియోగించిన మూలధనంలో కేవలం 32 శాతం మాత్రమే ఉందని వారు తెలిపారు.పరిస్థితి ఇలా ఉండగా, ప్రభుత్వం ఎఫ్‌డిఐ పరిమితిని 100 శాతానికి పెంచి, భారతదేశంలో కార్యకలాపాలు నిర్వహించడానికి విదేశీ మూలధనానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వడం సహేతుకం కాదని, ఈ నిర్ణయం భారత ఆర్థిక వ్యవస్థకు,బీమా కంపెనీలకు కూడా తీవ్ర నష్టం కలిగిస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికే ఉన్న కంపెనీలను స్వాధీనం చేసుకోవడానికి బిడ్లు కూడా వచ్చే అవకాశం ఉందని,విదేశీ మూలధనానికి పూర్తి స్వేచ్ఛ, అధిక ప్రాధాన్యతను అనుమతించడం వల్ల, ప్రజలకు, వ్యాపారాలకు అవసరమైన భద్రతను అందించడం కంటే లాభాలపైనే ఎక్కువ దృష్టి పెట్టడం ద్వారా బీమా పరిశ్రమ వృద్ధికి ఆటంకం కలుగుతుందని తెలిపారు. ఇది భారతీయ సమాజంలోని అణగారిన వర్గాల ప్రయోజనాలపై వినాశకరమైన ప్రభావాన్ని చూపుతుందని మండిపడ్డారు. తక్షణం ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్, రాజమండ్రి డివిజన్ ప్రధాన కార్యదర్శి యమ్. కోదండరామ్ డిమాండ్ చేశారు.ఈ నిరసన ప్రదర్శనకు అధికారులు, ఉద్యోగులు హాజరయ్యారు. మహిళా ఉద్యోగులు రేఖ, పుష్పాకుమారి, శరణ్య, శ్రీదేవి, శిరీష, రామలక్ష్మి, ప్రమద్వర, భానుమతి, సునీత, నాయకులు షఫీ, ఈశ్వరరావు,సత్యదేవా, పి ఎస్ ఎన్ రాజు,జి.శ్రీనివాస్, ఇమ్రాన్, బి.శ్రీనివాస్,రమేష్ బాబు,జిలానీ, సాయిబాబా, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా అధ్యక్షులు బొడ్డుకు**

# విమానాశ్రయంలో ఘన స్వాగతం

**నరసన్న, సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు**





**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజానగరం నియోజకవర్గం ఇంచార్జ్ రాజమహేంద్రవరం రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా మరో ఉన్నతి పదవిని చేజిక్కించుకోవడంతో నియోజకవర్గంలో తెదేపా శ్రేణుల సంబరాలు అంబరాన్నంటాయి. గురువారం జిల్లా అధ్యక్షులుగా బొడ్డు హైదరాబాదు నుండి మొట్టమొదటిసారిగా రాజమహేంద్రవరం విమానాశ్రయానికి రావడంతో తెదేపా శ్రేణులు పెద్ద ఎత్తున విమానాశ్రయానికి చేరుకొని, తీన్మార్ డబ్బులు, బాణాసంచి కాలుస్తూ బొడ్డు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. బూరుగుపూడిలో కొలువైయున్న సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కంటే నాగ కేశవరావు తదితరుల ఆధ్వర్యంలో బొడ్డుకు గజమాలలు వేసి, అభినందనలు తెలియజేశారు. కోరుకొండ స్వయంభు శ్రీలక్ష్మి నరసింహస్వామిని దర్శించుకుని బొడ్డు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్డు మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష పదవి కట్టబెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల ఆశీస్సులతోనే జిల్లా పదవి దక్కిందని, వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ అందరితో కలిసి పార్టీని మరింత ప్రతిష్ట పరుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కంటే నాగ కేశవరావు, తనకాల నాగేశ్వరరావు, అడపా వీరబాబు, దూది కాంతారావు, తెలగంశెట్టి శ్రీనివాస్, గంగిశెట్టి చంటిబాబు, మార్ని రాము, కంటే గణపతి, వల్లేపల్లి దుర్గారావు, పెదపాటి భీమరాజు, బదిరెడ్డి రాజా, అతికింశెట్టి కామరాజు, దాచేటి శ్రీను, మారిశెట్టి రమణ, పరస శ్రీనివాస్, మూడు మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బత్తుల చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** కోరుకొండ మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల వైద్యం చేయించుకున్న వారికి జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. గురువారం కోరుకొండ మండలంలోని బుచ్చింపేట గ్రామానికి చెందిన బత్తుల సూర్య చంద్రావతికి లక్ష ఇరవై ఐదు వేల రూపాయల ఎల్ఓసి పత్రాన్ని బత్తుల దంపతుల చేతుల మీద అందజేసి శాస్త్రచికిత్స విజయవంతం కావాలన్నారు. గాదరాడ గ్రామానికి చెందిన వెలుగుబంటి మునేశ్వరరావుకు 25 వేల రూపాయలు చెక్కును, నరసాపురం గ్రామానికి చెందిన తిరుపురశెట్టి వీర వెంకట్రావుకి 25వేల రూపాయల చెక్కును అందజేస్తూ, ఏ ఆపద వచ్చిన తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలు ఎన్డీఏ ప్రభుత్వానికి, బత్తుల కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్డాల శ్రీను, దూది కాంతారావు, యర్రంశెట్టి పోలారావు, తన్నీరు తాతాజీ, దిడ్డి మాధవరావు, పలువురు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలంకలో రష్మిక బ్యాచిలరేట్ పార్టీ..

## ఫ్రెండ్స్‌తో కలిసి జాలీ జాలీగా..





నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రస్తుతం శ్రీలంక వెకేషన్‌లో ఉంది. తన స్నేహితురాళ్లతో కలిసిబాగా ఎంజాయ్ చేస్తోంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరలవుతున్నాయి. అయితే వీటిని చూసిన నెటిజన్లు పెళ్లికి ముందు రష్మిక ఇస్తోన్న బ్యాచిలరేట్ పార్టీ ఇదేనని అభిప్రాయపడుతున్నారు. పాన్ ఇండియా హీరోయిన్ రష్మిక మందన్న సినిమా షూటింగులకు కాస్త బ్రేక్ ఇచ్చింది. చిన్న విరామం తీసుకుని తన స్నేహితులతో కలిసి శ్రీలంక వెకేషన్కు వెళ్లింది. ఈ ట్రిప్‌కు సంబంధించిన ఫొటోలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో షేర్ చేస్తోంది రష్మిక మందన్నా. బీచ్‌లో సేదతీరడం, స్నేహితులతో సరదాగా గడపడం ఇలాంటి మధుర క్షణాలను ఈ ఫొటోల్లో పంచుకుంది. గర్ల్స్ ట్రిప్స్ ఎంత సమయం ఉన్నా చాలా ప్రత్యేకమని, అయితే కొంతమంది స్నేహితులు రాలేకపోయారని కూడా రష్మిక మందన్నా తన పోస్టులో పేర్కొంది. ప్రస్తుతం రష్మిక మందన్నా శ్రీలంక వెకేషన్ కు సంబంధించిన ఫొటోల నెట్టింట వైరల్ గా మారాయి. కాగా రష్మిక స్నేహితుల లిస్టులో ప్రముఖ హీరోయిన్ వర్ష బొల్లమ్మ కూడా ఉండడం గమనార్హం. కాగా ఈ ఫొటోలను చూసిన చాలా మంది నెటిజన్లు ఇది పెళ్లికి ముందు రష్మిక మందన్నా ఇస్తోన్న బ్యాచిలరేట్ పార్టీ కావచ్చని అభిప్రాయపడుతున్నారు. కాగా రష్మిక, హీరో విజయ్ దేవరకొండను ఫిబ్రవరిలో పెళ్లి చేసుకోనున్నారని ప్రచారం జరుగుతోంది. కొన్ని రోజుల క్రితమే ఈ జంట కుటుంబ సభ్యులు, సన్నిహితుల మధ్య రహస్యంగా నిశ్చితార్థం చేసుకున్నారని తెలిసింది.

# సిల్వర్ స్క్రీన్ టూ రియల్ లైఫ్,, కరీనా కపూర్ మైండ్ బ్లోయింగ్ ఫ్యాక్ట్స్ గురూ,,!





వెండితెరపై కనిపించే స్టార్స్ లైఫ్ ఎప్పుడూ కలర్‌ఫుల్‌గానే ఉంటుంది. కానీ ఆ స్క్రీన్ వెనుక ఎవరికీ తెలియని బోలెడన్ని ఆసక్తికరమైన విషయాలు ఉంటాయి. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కరీనా కపూర్ ఖాన్ విషయంలోనూ అంతే. వెండితెరపై కనిపించే స్టార్స్ లైఫ్ ఎప్పుడూ కలర్‌ఫుల్‌గానే ఉంటుంది. కానీ ఆ స్క్రీన్ వెనుక ఎవరికీ తెలియని బోలెడన్ని ఆసక్తికరమైన విషయాలు ఉంటాయి. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కరీనా కపూర్ ఖాన్ విషయంలోనూ అంతే. మనం తెరపై చూసే స్టార్‌డమ్ వెనుక.. అసలు కరీనా ఎవరు? ఆమె గురించి చాలామందికి తెలియని ఇంట్రెస్టింగ్ ఫ్యాక్ట్స్ ఇప్పుడు చూద్దాం.

**పేరు వెనుక ఓ కథ**

కరీనా అనే పేరు వెనుక ఒక చిన్న కథ ఉంది. నిజానికి వాళ్ల తాతయ్య రాజ్ కపూర్ ఆమెకు 'సిద్ధిమ' అని పేరు పెట్టాలనుకున్నాడు. కానీ కరీనా తల్లి బబిత.. తాను ప్రెగ్నెంట్ టైమ్‌లో లియో టాల్‌స్టాయ్ రాసిన ప్రసిద్ధ నవల 'అన్నా కరెనినా' చదివిందట. అందులోని టైటిల్ క్యారెక్టర్ బాగా నచ్చడంతో.. కూతురికి 'కరీనా' అని పేరు పెట్టింది. అలా ఆమెకు ఆ వెరైటీ పేరు వచ్చింది.





# 'అవతార్-3' సినిమాపై సుకుమార్ రివ్యూ.. ఏమన్నాడంటే?

జేమ్స్ కామెరూన్ తెరకెక్కించిన ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'అవతార్: ఫైర్ అండ్ యాష్' ప్రపంచవ్యాప్తంగా అసాధారణమైన అంచనాలను క్రియేట్ చేస్తోంది. ఇప్పటికే అవతార్ ఫ్రాంచైజ్‌కు ఉన్న ఫ్యాన్‌బేస్‌కు తోడు, ఈ కొత్త భాగంపై వస్తున్న స్పందన సినిమాను ఒక సాధారణ రిలీజ్ స్థాయి దాటించి భారీ సినిమాటిక్ ఈవెంట్‌గా మార్చేస్తోంది. జేమ్స్ కామెరూన్ తెరకెక్కించిన ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'అవతార్: ఫైర్ అండ్ యాష్' ప్రపంచవ్యాప్తంగా అసాధారణమైన అంచనాలను క్రియేట్ చేస్తోంది. ఇప్పటికే అవతార్ ఫ్రాంచైజ్‌కు ఉన్న ఫ్యాన్‌బేస్‌కు తోడు, ఈ కొత్త భాగంపై వస్తున్న స్పందన సినిమాను ఒక సాధారణ రిలీజ్ స్థాయి దాటించి భారీ సినిమాటిక్ ఈవెంట్‌గా మార్చేస్తోంది. ముఖ్యంగా భారత మార్కెట్‌లో ఈ సినిమాపై క్రేజ్ రోజురోజుకీ పెరుగుతుండటం ట్రేడ్ వర్గాలను కూడా ఆశ్చర్యానికి గురి చేస్తోంది. అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభమైనప్పటి నుంచి టికెట్లు వేగంగా సేల్ అవుతున్నాయి. ఆన్‌లైన్ ట్రెండ్స్ చూస్తే అవతార్ పేరు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారిపోయింది. ట్రైలర్ విడుదలైనప్పటి నుంచి విజువల్స్, వరల్డ్ బిల్డింగ్, ఎమోషనల్ కంటెంట్ గురించి ప్రేక్షకులు విస్తృతంగా చర్చిస్తున్నారు. ఈ అన్ని అంశాలు కలిపి **'అవతార్:** ఫైర్ అండ్ యాష్'ను ఈ ఏడాది అతిపెద్ద సినిమాటిక్ ఈవెంట్‌గా నిలబెడుతున్నాయి. ఇప్పటికే ఈ చిత్రాన్ని చూసిన భారతీయ దర్శకుల ప్రశంసలు సినిమాపై హైప్‌ను మరింత పెంచాయి. ఎస్.ఎస్. రాజమౌళి ఈ చిత్రాన్ని చూసిన తర్వాత జేమ్స్ కామెరూన్‌తో ప్రత్యేకంగా చర్చ జరిపి, అవతార్ వరల్డ్‌పై తన అభిమానాన్ని వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ లిస్టులో 'పుష్ప' దర్శకుడు సుకుమార్ కూడా చేరారు.

# వార్నింగ్ ఇచ్చినా వినని అభిమాని..

## చిర్రెత్తిన బుమ్రా ఎయిర్ పోర్ట్‌లో ఏం చేశాడో తెలుసా..?





టీం ఇండియా ఫాస్ట్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా కోపంగా ఫ్యాన్ చేతిలోంచి ఫోన్ లాక్కుంటున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సంఘటన విమానాశ్రయంలో జరిగింది. దీంతో నెటిజన్లు పలు రకాల కామెంట్లతో చర్చకు దారితీశారు. భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య లక్నోలో జరగాల్సిన నాలుగో టీ20 మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. అయితే, మైదానం వెలుపల టీమిండియా స్పీడ్‌స్టర్ జస్ప్రీత్ బుమ్రా ప్రవర్తన ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా ఎంతో ప్రశాంతంగా ఉండే బుమ్రా, ఎయిర్‌పోర్ట్‌లో ఒక అభిమానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

**అసలేం జరిగింది?..**

ఎయిర్‌పోర్ట్‌లో బుమ్రా క్యూలో నిలబడి ఉన్న సమయంలో, పక్కనే ఉన్న ఒక అభిమాని ఆయన అనుమతి లేకుండా సెల్ఫీ వీడియో తీయడం ప్రారంభించాడు. అది గమనించిన బుమ్రా, మొదట అతన్ని సున్నితంగా హెచ్చరించారు. "వీడియో తీయకండి, ఫోన్ పడిపోతే నా తప్పు కాదు" అంటూ వార్నింగ్ ఇచ్చారు.

**వార్నింగ్ ఇచ్చినా వినకపోవడంతో..**

బుమ్రా హెచ్చరించినప్పటికీ, ఆ అభిమాని వీడియో తీయడం ఆపలేదు. పైగా "పర్వాలేదు సార్" అంటూ నిర్లక్ష్యంగా సమాధానమిచ్చాడు. దీంతో సహనం కోల్పోయిన బుమ్రా, ఒక్కసారిగా ఆ అభిమాని చేతిలోని ఫోన్‌ను లాక్కున్నాడు. దీనికి సంబంధించిన దృశ్యాలు కెమెరాలో నిక్షిప్తమై సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.

వీడియోలోని సంభాషణ ఇలా ఉంది:

అభిమాని: "సార్, మీతోనే వస్తాను."

బుమ్రా: "నీ ఫోన్ కింద పడిపోతే నన్ను అడగకు."

అభిమాని: "పర్వాలేదు సార్."

బుమ్రా: "అవునా.. అయితే సరే" అంటూ వెంటనే అతని ఫోన్ లాక్కున్నారు.

**టీ20 సిరీస్‌లో భాగమైన బుమ్రా..**

జస్ప్రీత్ బుమ్రా ప్రస్తుతం దక్షిణాఫ్రికాతో జరుగుతున్న టీం ఇండియా టీ20 సిరీస్‌లో పాల్గొంటున్నాడు. కటక్‌లో జరిగిన మొదటి టీ20లో అతను రెండు వికెట్లు పడగొట్టాడు. ముల్లన్‌పూర్‌లో జరిగిన రెండో టీ20లో అతనికి వికెట్ దక్కలేదు. వ్యక్తిగత కారణాల వల్ల ధర్మశాలలో జరిగిన మూడో టీ20కి బుమ్రా దూరమయ్యాడు. లక్నోలో జరగాల్సిన నాల్గవ టీ20 రద్దు అయిన సంగతి తెలిసిందే. ఈ సిరీస్‌లో ఐదవ, చివరి టీ20 డిసెంబర్ 19న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరగనుంది.

# ఒక్కో సీజన్‌కు రూ. 170 కోట్లు..

## కేకేఆర్‌తో బాద్‌షా సంపాదన చూస్తే మైండ్ బ్లాక్..!



సినిమాల్లో పరాజయాలు ఎదురైనా, క్రికెట్ రంగంలో ఆయన వేసిన వ్యూహాలు బాక్సాఫీస్ హిట్ల కంటే ఎక్కువ ఫలితాలను ఇస్తున్నాయి. జట్టు విజయవంతమైతే, షారూఖ్ లాభాల బాట మరిన్ని రికార్డులను సృష్టించడం ఖాయం. భారతదేశంలో క్రికెట్ అంటే కేవలం ఆట మాత్రమే కాదు, అది ఒక భారీ వ్యాపారం. ఈ వ్యాపారంలో అత్యంత విజయవంతమైన యజమానులలో షారూఖ్ ఖాన్ ఒకరు. కేవలం సినిమాల ద్వారానే కాకుండా, ఐపీఎల్ ఫ్రాంచైజీ కేకేఆర్ ద్వారా కూడా ఆయన కోట్లాది రూపాయల లాభాలను ఆర్జిస్తున్నారు. సంపాదన ఎలా వస్తుంది?.. ఒక ఐపీఎల్ జట్టుకు ఆదాయం ప్రధానంగా మూడు మార్గాల ద్వారా వస్తుంది. బీసీసీఐ రెవెన్యూ షేర్: టీవీ ప్రసార హక్కులు, సెంట్రల్ స్పాన్సర్‌షిప్ ద్వారా వచ్చే లాభాల్లో కొంత భాగాన్ని బీసీసీఐ అన్ని జట్లకు పంచుతుంది.

**బ్రాండ్ ఎండార్స్‌మెంట్స్ & స్పాన్సర్‌షిప్:** జట్టు జెర్సీపై ఉండే లోగోలు, ఇతర స్థానిక స్పాన్సర్‌షిప్‌ల ద్వారా భారీ ఆదాయం లభిస్తుంది.

**టికెట్ అమ్మకాలు, ప్రైజ్ మనీ:** మ్యాచ్ టికెట్ల అమ్మకాలు, టోర్నీలో గెలిస్తే వచ్చే ప్రైజ్ మనీ అదనం.

**లాభాల లెక్కలు (అంచనా):** వార్షిక ఆదాయం: ఒక ఐపీఎల్ సీజన్ ద్వారా కేకేఆర్ సుమారు రూ. 250 నుంచి రూ. 270 కోట్ల వరకు ఆదాయాన్ని గడిస్తోంది.

**ఖర్చులు:** ఆటగాళ్ల జీతాలు, జట్టు నిర్వహణ, ప్రయాణ ఖర్చులు వంటి వాటి కోసం సుమారు రూ. 100 కోట్లు ఖర్చు అవుతాయి.

**నికర లాభం:** అన్ని ఖర్చులు పోను, ఒక్కో సీజన్‌కు కేకేఆర్ ఫ్రాంచైజీకి రూ. 150 నుంచి రూ. 170 కోట్ల నికర లాభం వస్తుందని నివేదికలు చెబుతున్నాయి.

**షారూఖ్ ఖాన్ వ్యక్తిగత వాటా:** కేకేఆర్ జట్టులో షారూఖ్ ఖాన్‌కు 55 శాతం వాటా ఉంది (మిగిలిన వాటా జూహీ చావ్లా, ఆమె భర్త జయ్ మెహతా వద్ద ఉంది). ఈ లెక్కన, ఫ్రాంచైజీకి వచ్చే లాభాల్లో షారూఖ్ ఖాన్ వాటా ఒక్క ఏడాదికి సుమారు రూ. 80 కోట్ల వరకు ఉంటుందని అంచనా.

**పెరుగుతున్న నెట్ వర్త్:** కేకేఆర్ జట్టు విలువ, ఐపీఎల్ ప్రాచుర్యం పెరగడం వల్ల షారూఖ్ ఖాన్ ఆస్తి భారీగా పెరిగింది. హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2025 ప్రకారం, ఆయన నికర ఆస్తి విలువ సుమారు రూ. 12,490 కోట్లు. గత ఏడాదిలో ఆయన ఆస్తి సుమారు రూ. 5,000 కోట్లు పెరగడం గమనార్హం. ఇందులో కేకేఆర్ సాధించిన విజయాలు (ముఖ్యంగా 2024 ఐపీఎల్ టైటిల్) కీలక పాత్ర పోషించాయి. సినిమాల్లో పరాజయాలు ఎదురైనా, క్రికెట్ రంగంలో ఆయన వేసిన వ్యూహాలు బాక్సాఫీస్ హిట్ల కంటే ఎక్కువ ఫలితాలను ఇస్తున్నాయి. ఐపీఎల్ 2026 కోసం కేకేఆర్ ఇప్పటికే కామెరూన్ గ్రీన్ (రూ. 25.20 కోట్లు) వంటి ఆటగాళ్లను కొనుగోలు చేసి మరింత బలోపేతం అయింది. జట్టు విజయవంతమైతే, షారూఖ్ లాభాల బాట మరిన్ని రికార్డులను సృష్టించడం ఖాయం.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com